## అర్బన్ పార్క్‌ను ఆకర్షణీయమైన

# పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



7లో

సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...




మంగళవారం 11, ఫిబ్రవరి 2025 8 పేజీలు




## స్థానిక సంస్థల ఎన్నికలకు

# సర్వం సిద్ధం

- ఎన్నికల తుది ఓటర్ల జాబితా విడుదల
- జిల్లాలో 22 జడ్పీటీసీ, 236 ఎంపిటిసి స్థానాలు ఖరారు
- ఎన్నికలకు 1253 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు

వివరాలు 2లో..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్‌న్యూస్)- స్థానిక సంస్థల ఎన్నికలు ఎపుడెపుడు అని ఎదురు చూస్తున్న ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. సుమారు ఏడాది కాలంగా స్థానిక సంస్థల పాలక మండలాలు రద్దు అయినా విషయం పాఠకులకు విదితమే. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగాన్ని జిల్లా పరిషత్ సిఈఓ బి నాగలక్ష్మి, డిప్యూటీ సీఈఓ కె.చంద్రశేఖర్‌లు సమాయత్తం చేసారు. ఈ క్రమంలో ఓటర్ల జాబితాను 22 ప్రజాపరిషత్ కార్యాల యాలకు అధికారికంగా పంపించడం జరిగింది. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు ఎన్నికల పర్యవేక్షలుగా వి.బి. వి.కె ప్రసాద్ ను నియమించడం జరిగింది. అంతే కాకుండా తుది ఓటర్ల జాబితాను ఆయా మండలాధికారులు తమ కార్యాలయాల్లోని నోటీసు బోర్డులలో ఏర్పాటు చేయాలని జిల్లా పరిషత్ సిఈఓ బి నాగలక్ష్మి ఆదేశాలు జారీ చేసారు.



## పెట్రోల్ బంకుల్లో

# ఏం జరుగుతుంది..!?

- నియమాలకు మంగళం..
- పట్టించుకోని సంభందిత అధికారులకు



పినపాక సూర్య (మేజర్ న్యూస్)- ఏజెన్సీ ప్రాంతంలో రోజురోజుకు కొంతమంది బడా బాబులు ఆగడాలు మితిమీరుతున్నాయి. ధన బలంతో అధికారుల నోళ్లు మూస్తూ అక్రమ దందాలకు తెర లేపుతున్నారు. అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బడాబాబులు కొందరు అమాయక ఆదివాసులను తమ ఆస్తులకి బినామీలుగా పెట్టుకొని కోట్లు గడిస్తున్నారు. ఇదే కోవలో పినపాక మండలంలో కొందరు బడా బాబులు బినామీల పేరుతో పెట్రోల్ బంకులు నిర్వహిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేస్తూ అమాయకుల జేబులు గుల్ల చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీ నాయకుడి పంచన చేరి పబ్బం గడుపుకోవడం వీళ్ళ నైజం.

2వ పేజీలో...



- సుమారు 85 వేల నుండి 90 వేల బస్తాలు మార్కెట్ కు వచ్చినట్లు అంచనా
- జెండా పాట రు.14000 గా ప్రారంభం

## ఖమ్మం మార్కెట్‌కు

# పోటెత్తిన మిర్చి

ఖమ్మం (సూర్య బ్యూరో) : ఖమ్మం మార్కెట్ కు ఎర్ర బంగారం పోటెత్తింది. ఖమ్మం మిర్చి మార్కెట్ కు సుమారు 85,000 నుంచి 90,000 మిర్చి బస్తాలు వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. సోమవారం జెండా పాట 14, 000 గా ప్రారంభమైంది. ఖమ్మం మార్కెట్ కు అధిక ధరలు వస్తుండడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా ఖమ్మం, మహబూబాద్ సరిహద్దు ఆంధ్ర రాష్ట్రం నుండి ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మిర్చి రైతులు తాము పండించిన మిర్చి బస్తాలను తీసుకొస్తున్నారు. దీంతో ఖమ్మం మిర్చి మార్కెట్ కు తాకిడి పెరిగింది.



# స్కూల్ ఆటో బోల్తా

ముగ్గురు విద్యార్థులకు తీవ్రగాయాలు

బోల్తా పడిన ఆటోను పరిశీలిస్తున్న ఎస్సై

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి10) మండలంలోని స్కూల్ ఆటో బోల్తా పడి ముగ్గురు విద్యార్థులకు తీవ్రగాయాల్కైన ఘటనకారేపల్లి మండలం ఎర్రబోడు సమీపంలో సోమవారం చోటుచేసుకుంది.

2లో

## జ్ఞాపకాల పొదరిల్లు ఫోటోగ్రఫీ రంగం

మేయర్ పూన కొల్లు నీరజ



2లో

## విద్యార్థుల ఆలోచనలు సృజనాత్మకంగా ఉండాలి

ఉసిరికాయలపల్లిలో మోటివేషన్ తరగతులు



2లో

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 10) విద్యార్థుల ఆలోచనలు సృజనాత్మకంగా ఉండాలని ఎయిర్‌పోర్ట్ ఆథారిటీ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న ఆకాంక్షించారు. సోమవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ వైరా డివిజన్‌లోని 4 పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహించారు. వీటిని ఏటీడీవో ఎస్‌కే. జహిరుద్దీన్ ప్రారంభించారు.

## గిరిజన దర్బార్‌లో వచ్చిన సమస్యలను విడతల వారీగా పరిష్కారం

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



2లో

# స్కూల్ ఆటో బోల్తా

మొదటి పేజీ తరువాయి

పోలీసుల కథనం ప్రకారం... మేకలతండాకు చెందిన ఆకాష్ తన ఆటో ద్వారా మాణిక్యారం(గుడితండా), ఎర్రబోడు గ్రామాలకు చెందిన 12 మంది విద్యార్థులను కారేపల్లిలోని ఓ ప్రయివేటు స్కూల్ తీసుకవెళ్ళి తీసుకవస్తుంటాడు. ఈ క్రమంలో సోమవారం బడి విడిచిన అనంతరం తన ఆటోలు విద్యార్థులకు తీసుకవెళ్తున్నాడు. ఎర్రబోడు దాటిన అనంతరం ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్ళి బోల్తా పడిరడి. ఈ ప్రమాదంలో మాణిక్యారం(గుడితండా)కు చెందిన ముగ్గురు విద్యార్థులకు తీవ్రగాయాలు కాగా మిగితా వారికి స్వల్పగాయాల్కెనాయి. యువన్‌సింగ్ నాయక్‌కు రెండు కాళ్లు విరగా, వైష్ణవి నడుముకు, విఘ్నేష్ కంటి వద్ద తీవ్రగాయాల్కెనాయి. బాధితుల పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జ్ఞాపకాల పొదరిల్లు ఫోటోగ్రఫీ రంగం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమం సోమవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ నీరజ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగం సామాజిక మధ్యమాలతో పాటు అనునిత్యం అందుబాటులో ప్రతి ఒక్కరి జ్ఞాపకాల పొదరిల్లుగా మారిందని ఫోటో వర్తమానాన్ని భవిష్యత్తులో చూపే ఒక సాధనం మారే విధంగా ప్రతి ఒక్కరూ ఫోటోగ్రఫీ అభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆమె ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై.హనుమంతరావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కే హుస్సేన్, కోశాధికారి మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కన్నె గుండ్ల అశోక్, నాగరాజు దేవర, ఎడిట్ పాయింట్ రమేష్ జిల్లా అధ్యక్షులు మరగాని వెంకట్, పిన్ని కనకారావు, తిరుపతిరావు, కే రఘు, కేఎస్ బాబా అన్ని మండలాల పిఎస్టీలు జిల్లా శాశ్విత సభ్యులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆలోచనలు సృజనాత్మకంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు ఒకలక్ష్యం ఉండాలని దానికి అనుగుణంగా ప్రణాళికబద్దంగా చదవాలని ఏఏఐ ఏజీఎం గంగావత్ వెంకన్న అన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదని దానికి తానే ఉదహరణ అని అన్నారు. పేదరికం నుండి ఏయిర్‌పోర్టులో ఉన్నత ఉద్యోగం ఎదిగానన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవచేయాలని దృక్పథం ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎంలు జీ.నాగరాజు, ఎన్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జీ.శ్రీనివాసరావు,ఎం.బావుసింగ్, గోపి, జీ.సక్రాం, జీ.రవి, రాములు, అజ్మీర సోమ్లా,ఎం.శివ,వీరన్న, కిషోర్‌రెడ్డి. బి.రాందాస్, మఎం. తిరుమల పాల్గొన్నారు.

# సమస్యలు మీవి...పరిష్కారం మాది...

### అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో బాలమేళా..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని ఎర్రగుంట మండల ప్రాథమిక పాఠశాలలో సోమవారం బాలమేల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు టిఎల్ఎం ప్రాజెక్టులు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు వసుంధర మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ బాలమేళా నిర్వహించామని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలోని నైపుణ్యం, అభ్యాసన సృజనాత్మక అంశాలను పరిశీలించి మండల స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ కార్యదర్శి శ్రీను, ఉపాధ్యాయులు బాబూలాల్,కృష్ణ, శ్రీలత, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

ఈ ఎన్నికల్లో జిల్లాలోని 22 మండలాలలో గల 236 ఎంపీటీసీ స్థానాల పరిధిలో 1253 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎన్నికల్లో 3,19,626 పురుష ఓటర్లు ఉండగా, 3,37,818 మంది మహిళా ఓటర్లు, 22 మంది ఇతరులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎంపీటీసీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా 6,57,336 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలిగింది.ఎంపీటీసీ ఎన్నికల అనంతరం 22 జడ్పీటీసీ లకు కూడా ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగింపు దశకు చేరుకున్నట్లు అయింది.

### రాజకీయ పార్టీలు సహకరించాలి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.



భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీలలో పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఆమోదం, అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీలో పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఆమోదం, అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 9 నుండి13వ తేదీ వరకు పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. భద్రాచలం గ్రామ పంచాయతీలో 41 వేల ఎనిమిది మంది ఓటర్లు కు గాను 60 పోలింగ్ కేంద్రాలు, సారపాక గ్రామపంచాయతీ పరిధిలో 19045 మంది ఓటర్ల కు గాను 36 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ఈనెల 11 వ తేదీ న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని, ఏదైనా పోలింగ్ కేంద్రాల గుర్తింపు లో అభ్యంతరాలు లేదా ఓటర్లకు దూరంగా ఉన్నట్లయితే లికిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు 12 వ తేదీన అభ్యంతరాల పరిశీలన ఫిబ్రవరి 14వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె అన్నారు.

# పెట్రోల్ బంకుల్లో ఏం జరుగుతుంది..!?

మొదటి పేజీ తరువాయి



ఇటువంటి వారినీ అధికార పార్టీ నేతలు చేరదీస్తుండడంతో కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలకి విలువ లేకుండా పోతుందని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఉరుకులు, పరుగుల జీవితం..యాంత్రిక జీవన విధానంలో పేద,మధ్య తరగతి వర్గాల్లో అధిక శాతం ప్రజలు ద్విచక్ర వాహనాలు వాడుతున్నారు. ఒక్కో ఇంట్లో రెండు మూడు బైకులు సైతం ఉన్నాయి.మధ్య తరగతిలో కొద్ది మెరుగైన ఆదాయం ఉన్నా వారు సొంత కారును కలిగి ఉంటున్నారు. ఏ వాహనం నడవాలన్నా పెట్రోల్, డీజిల్ తప్పనిసరి. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా అనేక మంది కొత్త బంకులను స్థాపించాలనే చూస్తున్నారు.పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు అమలవుతున్నాయా? వినియోగదారులు ఆయా బంకుల యజమానులను ప్రశిస్తున్నారా? పినపాక మండల వ్యాప్తంగా బంకులు ఉన్నప్పటికి.,సగం శాతం పెట్రోల్ బంకుల్లో మౌలిక సౌకర్యాలు అమలు కావడం లేదు. మండలంలో వ్యాప్తంగా మొత్తం మూడు పెట్రోల్ బంకులు ఉన్నాయి. పెట్రోల్ బంకులకు అనుమతి మంజూరు చేసేటప్పుడు యజమాలు పది నియమాలను ఖచ్చితంగా పాటిస్తామని, అన్ని సౌకర్యాలు ఉండే విధంగా బంకులు నిర్వహిస్తామని సంబంధిత అధికారులకు రాత పూర్వకంగా హామీ ఇస్తున్నారు. అనంతరం వారి ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారు. ప్రధానంగా బంకుల యజమానులు వినియోగదారులకు ఎయిర్ మిషన్ ఏర్పాటు చేసి దాని ద్వార వినియోగదారులకు ఉచితంగా ఎయిర్ అందించాల్సి ఉంటుంది. డబ్బులు మాత్రం అడుగవద్దు. బంకు వద్ద ప్రథమ చికిత్సకోసం ప్రత్యేకంగా బాక్స్ ఏర్పాటు చేసి వాటిలో ఉండే మందులపై గడువు తేదీ తప్పకుండా ఉండాలనే నిబంధన ఉంది. గడువు తేదీ అయిపోతే వాటిని వెంటనే బాక్స్ నుంచి తొలగించాలి. తాగనీరు, ఉచిత ఫోన్ సౌకర్యం, మరుగుదొడ్లు, ఫిర్యాదు బాక్స్, పెద్ద అక్షరాలతో ధరల పట్టిక, ఫైర్‌సేఫ్టీ డివైజర్స్, బిల్లు ఇవ్వడం, క్వాంటిటీ, క్వాలిటీ కోసం 5లీటర్ల క్యాన్ ఇలా ప్రతి బంకులో వినియోగదారులకు సౌకర్యాలు ఉండాలని నియమాలు ఉన్నాయి. ఈ నియమాలకు ఆయా యజమానులు వాటికి మంగళం పాడుతున్నారు. గుట్టలో ప్రతి పెట్రోల్ బంకులో నామమాత్రంగానే కేవలం నాలుగైదు సౌకర్యాలు తప్ప అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న పెట్రోల్ బంకులు ఏఒక్కటీ లేవు. కొంతమంది నిర్వాహకులు వినియోగదారులతో సఖ్యత లేకుండా దురుసుగా వ్యవరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బంకుల్లో ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టింపులేనట్లుగా వ్యవరిస్తున్నారు. వినియోగదారులు మాత్రం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రతీ పెట్రోల్ బంకును ఆకసిక్మంగా తనిఖీలు చేసి సౌకర్యాలను పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక వినియోగదారులు కోరుతున్నారు.పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు చట్టబద్ధంగా అందించాల్సిన సేవలను నిర్వాహకులు గాలికి వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం కల్పించాల్సిన మౌలిక సదుపాయాలకు తిలోదకాలు ఇస్తున్నారు పెట్రోల్‌బంకుల్లో ఇంధనాన్ని విక్రయించడమే కాదు.. వినియోగదారులకు వాటిల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ అవి ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గిరిజన దర్బార్ లో వచ్చిన సమస్యలను విడతల వారీగా పరిష్కారం

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం ఐటిడిఏ, సూర్య(మేజర్ న్యూస్)-** అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఐటీడీఏ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బారులో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబాలను విడతల వారీగా వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఏఓ సున్నం రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చంద్రశేఖర్, ఎస్‌డిసి రవీంద్రనాథ్, ఎస్ ఓ ఉదయ భాస్కర్, ఏ పి ఓ పవర్ వేణు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎల్ టి ఆర్ డిటీ మనిధర్, డి యం జి సి సి సమ్మయ్య,మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏ ఈఈ నారాయణరావు, హెచ్ ఈ ఓ లింగ నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, జేడీఎం హరికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సబ్జెక్టు వారీగా ప్రతిరోజు రివిజన్ చేసుకోవాలి



**కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కొల్లి కల్పనా చౌదరి**

**కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైటింగ్ ప్యాడ్స్‌ను పంపిణి**

**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని సర్వారం గిరిజన ఆశ్రమ పాఠశాల, రుద్రంపూర్ జిల్లా పరిషత్ పాఠశాల, పెనగడప జిల్లా పరిషత్ పాఠశాల, హేమచంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రైటింగ్ ప్యాడ్స్ ను పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కొల్లి కల్పనా చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యే రైటింగ్ ప్యాడ్స్‌ను అందజేసారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు ఎంతవరకు పరీక్షలకు సంసిద్ధమయ్యారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున కష్టపడి చదవాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షలు అంటే ఆందోళన చెందొద్దని, ప్రశాంతంగా చదువుకోవాలని, సబ్జెక్టు వారీగా ప్రతిరోజు రివిజన్ చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల ద్వారా ఉత్తీర్ణత శాతం అంచనాలను స్వయంగా అడిగి తెలుసుకుని పరీక్షల తేదీ దగ్గర పడుతుండడంతో ఉపాధ్యాయులు వారి మీద ఎక్కువ దృష్టి పెట్టి భయాందోళన తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, వాలంటీర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయలేరు

**ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఈసం నరసింహారావు**



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** టీఆర్ఎస్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయలేరని ప్రజలు టిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ ఆదివాసి జిల్లా నాయకులు ఈసం నరసింహారావు అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి అధికార దాహంతో దోచుకోవటం దాచుకోవటమే దేంగా పనిచేసి ఇప్పుడు ప్రజల సమస్యలకోసం మాట్లాడుతుంటే తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అధికారం ఉన్నప్పుడు అధికారులని ప్రజలని భయభ్రాంతులకు గురిచేసి అక్రమ పద్ధతిలో మాయ మాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచి అధికారం పోగానే అన్ని ఎన్నికలలో చేతులెత్తేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో పోటీ చేయకుండా తప్పించుకొని తిరుగుతున్నారన్నారు. అధికారం పోగానే సింగరేణి ఎన్నికలలో పోటీ చేయకుండా తప్పించుకున్నారని , ఇప్పుడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకుండా చేతులెత్తేసారన్నారు. ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీ మీద విశ్వాసం లేదన్నారు. 10 సంవత్సరాల మీ అరాచకాన్ని దొరలపాలని తెలంగాణ ప్రజలు గమనించినారని, అందుకే మిమ్మల్ని ఫామ్ హౌస్‌కి పరిమితం చేసారని ఇకనైనా మీ పిట్టలదొర వేషాలు మానుకోవాలని పేర్కొన్నారు.

# హెల్మెట్ బరువు కాదు మనబాధ్యత



**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**భద్రాచలం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య**

**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)–** బ్రతుకుతెరువు కోసం బాధ్యతగా బరువు మోస్తున్నారు. బ్రతకడం కోసం హెల్మెట్ బరువు మోయలేరా ? అని భద్రాచలం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య పేర్కొన్నారు. సోమవారం భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో వాహనదారులకు రోడ్డు భద్రత జాగ్రత్తలపై, రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకతను గురించి వినూత్నంగా వివరించారు. బాధ్యత గల పౌరులుగా, తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనే సందేశాన్ని అందించారు. నన్ను ధరించు – నిన్ను రక్షిస్తా" అనే సందేశంతో, హెల్మెట్ ధరించడమంటే ప్రాణాల పట్ల బాధ్యతగల మనుగడ అని ప్రజలకు వివరించారు. హెల్మెట్ రిక్వెస్ట్ చేస్తోంది: "నన్ను ధరించి నీ ప్రయాణం సాగించు. నీ ప్రాణాలను కాపాడుతా" అంటూ అయన ఇచ్చిన సందేశం ప్రజల దృష్టిని ఆకర్షించింది. ప్రతిరోజూ జరిగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఆ జాగ్రత,నిర్లక్ష్యం, మద్యం , వాహనము సెల్ఫోన్లో మాట్లాడడం చేయరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి.. విలువైన ప్రాణాలను కాపాడుకోండి అని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని అయన పిలుపునిచ్చారు.

## దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంగీలాల్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు ఆఫీస్ ఇంచార్జి తంబూరి దయాకర్ రెడ్డి పుట్టినరోజు సోమవారం ఘనంగా జరిగింది. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ దయాకర్ రెడ్డిని కలిసి పూల బోకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలుతెలిపారు. దయాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతోఉండాలని మంగీలాల్ ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రాంబాబు, ఆర్కే నాయుడు, మెంతుల కృష్ణ ఉన్నారు.




# టీయుసిఐ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా మహాసభను జయప్రదం చేయండి

**మల్లెల వెంకటేశ్వర్లు**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైల్వే కాంట్రాక్టు కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని ఇల్లందు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి సి.ఎస్.పి,రైల్వే ట్రాక్, రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద పి ఎస్ సి డబ్ల్యూ బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా ప్రథమ మహాసభ ఈనెల 16న కొత్తగూడెంలోని ఉర్దూగర్, ఫంక్షన్ హాల్లో జరుగుతుందని, ఈమహాసభను జయప్రదం చేసేందుకు రైల్వే కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పిఎస్ సి రైల్వే కాంట్రాక్టు కార్మికులు గత మూడు దశాబ్దాలుగా రైల్వే ట్రాక్ లో బతుకులు బుగ్గి చేసుకొని, ఎండలో వానలో చలిలో ఎండుతూ వణుకుతూ తడుస్తూ సింగరేణి వాగిన్ల ద్వారా కోల్ ట్రాన్స్పోర్ట్ చేసే దాంట్లో ఎప్పటికప్పుడు ట్రాక్లు మరమ్మత్తు చేస్తూ, వాగిన్లకి ఇబ్బంది లేకుండా ఎంత పనైనా కార్మికులు సమానంగా కొలతలు పెట్టుకొని భాగాలు పంచుకొని తమ ఇంటి పనిగా పనిచేస్తున్న సింగరేణికాంటాక్ట్ కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కీలకమైన విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వాలు మారినకూడా ఫలితంలేకపోయిందన్నారు. కనీసం పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు ఈ కార్మికులకు స్కిల్డ్ వేతనాలు, ఇచ్చే విధంగా టెండర్లు మోడిఫై చేసి ఈ కార్మికులకు న్యాయం చేయాలని సింగరేణి, సివిల్ అధికారులను కోరారు. ఈ సమస్యలపై సింగరేణిలోని రైల్వే ట్రాక్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరూ ఐక్యంగా తమ హక్కులు సాధించుకునేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 16న మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, గద్దల రాంబాబు, షేక్ యాకూబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం అశ్వారావుపేట పట్టణంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. పాత్రికేయుడు నాగబాబు కుమారుడు కొద్దిరోజుల క్రితం ప్రమాదానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో వారి నివాసానికి వెళ్ళిన మెచ్చా బాలుడ్ని పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మున్నా కుటుంబ సభ్యులను మెచ్చా పరామర్శించారు. అనంతరం పట్టణంలో జరిగిన పలు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, మోహన్ రెడ్డి, టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, జుజ్జువరపు శ్రీరామమూర్తి, తాళం సూరి, తగరం హరి, అమీర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో పర్యటించారు. ఈ క్రమంలో పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించి గుత్తే దారులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మడకం వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకలో, తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అదే విధంగా స్థానిక శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో తోకల సురేష్ కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డి.ఏ.ఈ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్రీడలను ప్రారంభించిన చైర్మన్ దినేష్ కుమార్ శుక్ల





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** హెచ్ డబ్ల్యూ పి గౌతమి నగర్ కాలనీలో సోమవారం (డిఏఈ) డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ పరిధిలో నిర్వహించిన సాంస్కృతిక, క్రీడల పోటీలను ప్రారంభించిన బారాజల కర్మాగార రెగ్యులేటర్ బోర్డ్ చైర్మన్ దినేష్ కుమార్ శుక్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 39వ డి.ఏ.ఈ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ - 2024-25 క్రీడా కార్యక్రమాలను ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డి.ఏ.ఈ) పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్య సమతుల్యతకు ఎంతో ఉపయోగపడతాయి. పోటీల్లో గెలుపోటములు సహజం. గెలుపొందినవారు విజేతలుగా నిలవగా, ఓటమి పాలైనవారు భవిష్యత్తులో మరింత పట్టుదలతో సాధన చేసి విజయాలను సాధించాలన్నారు. ఈ పోటీల్లో 8 మహిళా జట్లు, 8 పురుషుల జట్లు, 8 వెటరన్ జట్లు పాల్గొంటున్నాయి. క్రీడా కార్యక్రమాల అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెవీ వాటర్ బోర్డ్ ఇంటర్నల్ ఫైనాన్షియల్ అడ్వైజర్ ముదిట్ శ్రీ వాస్తవ, హెవీ వాటర్ బోర్డ్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ సత్య కుమార్, బారాజల కర్మాగార జనరల్ మేనేజర్ హెచ్.కే. శర్మ ఇతర ఉన్నతాధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తునికాకు టెండర్ల జాప్యంపై ప్రభుత్వం స్పందించాలి

## తక్షణమే ఫ్రూనింగ్ పనులు చేపట్టాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకు, గిరిజనేతర పేదలకు రెండో పంటైన తునికాకు సేకరణపై జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వం స్పందించి తక్షణమే టెండర్లు ఆహ్వానించి ఫ్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్లో అయన మట్లాడుతూ తునికాకు సేకరణ ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల లాభాన్ని ఆర్జించిపెడుతున్న తునికాకు సేకరణకు టెండర్లు ఆహ్వానించి ఫ్రూనింగ్ పనులు చేపట్టాల్సి ఉండగా ప్రభుత్వం నేటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. మోడెం పనులు జాప్యం జరిగితే ఆకు నాణ్యత లోపించి ప్రమాదం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అష్టకష్టాలు పడి, ప్రమాదపుటంచున ఆకు సేకరిస్తున్న కార్మికులకు గిట్టుబాటు ధర చెల్లించాల్సిన అవసరం ప్రభుత్వం ఉందని, యాభై ఆకుల కట్టకు రూ.మూడు రూపాయలు చెల్లించాలని, బకాయి బోనస్ తక్షణమే పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తునికాకు సేకరణ జాప్యంపై సంబంధిత శాఖ మంత్రికి లేఖ పంపినట్లు అయన తెలిపారు. జిల్లాలో తునికాకు సేకరణకు తక్షణమే టెండర్లు ఆహ్వానించి మోడెమ్ పనులు చేపట్టాలని తద్వారా ఏజెన్సీ గిరిజనులకు, గిరిజనేతర పేదలకు వేసవి పంట ద్వారా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సిపిఐ, ఏఐకెఎస్, బికెఎంయు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఈనెల 16న టియుసిఐ భద్రాద్రి జిల్లా మొదటి మహాసభ

## టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్ రావు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** ఈ నెల 16న కొత్తగూడెం పట్టణ ఉర్దూఘర్లో జరుగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి మహాసభ ను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏడులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు.సోమవారం జూలూరు పాడు బస్టాండ్ ఆటో అడ్డా వద్ద కార్మికులతో కలిసి మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు.గోపాలరావు మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై టియుసిఐ ఉద్యమిస్తుందని తెలిపారు. జిల్లాలో సింగరేణి, మున్సిపల్, విద్యుత్, గ్రామపంచాయతీ, హమాలీ,మోటార్, ఆటో, అంగన్వాడి ఆశ మిడ్ డే మిల్స్, కెజిబివి హాస్టల్ కార్మికులు, గ్రామ దీపికలు మెప్మా తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం టియుసిఐ పోరాడుతుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి కార్మిక హక్కులపై దాడి చేస్తూ కార్మికులను బానిసలుగా చేస్తున్నా రని ఆరోపించారు.భారత కార్మిక వర్గం అనేక వీరోచిత పోరాటాలు చేసి హక్కులను సాధించుకుందన్నారు. కార్మికులు హక్కుల కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లాలో అనేక పోరాటా లు నిర్వహించిందని,గత ఉద్యమాన్ని రాజకీయ కర్తవ్యాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించు కోవట కోసం ఈ నెల 16న జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుందని, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని గోపాలరావు కోరారు.ఈ కార్యక్రమం లో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాయల సిద్ధు, మురళి, సతీష్, వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వనమా





**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రక్కన నూతనంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవం వేలాదిమంది భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. సోమవారం ఆలయ ఈవో రజనీకుమారి ఆధ్వర్యంలో అర్చక స్వాములు, దేవస్థాన సిబ్బంది , మహిళా భక్తులు, శివ దీక్ష స్వాములు, ఇతర ప్రాంతాల నుండి విచ్చేసిన వేలాదిమంది భక్తుల శివనామ స్మరణలో హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆలయ ప్రాంగణం మార్మోగుతుండగా ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. శివాలయంలో విగ్రహాలను చేయించి స్వామివారికి సమర్పించిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పద్మావతి దంపతులు, వనమా కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా పూజలు చేశారు. స్వామివారి శివపార్వతుల కళ్యాణం సందర్భంగా నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వనమా కుమారులు రాఘవేంద్రరావు, రామకృష్ణ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టేకులపల్లి సంత ప్రాంతాన్ని సందర్శించిన అధికారులు

## "సూర్య" కథనానికి స్పందన


సూర్య

09 Feb 2025 - Page 2

టేకులపల్లి సంత వద్ద రద్దీ.. నిలిచినా రాకపోకలు..



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండల కేంద్రంలో ప్రతీ శనివారం నిర్వహించే పశువుల సంత ప్రాంతాన్ని టేకులపల్లి ఎంపీడీఓ రవీందర్ రావు, ఎస్సై సురేష్ లు సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ శనివారం నిర్వహించిన సంత వద్ద విపరీతమైన రద్దీగా మారి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడటతో "టేకులపల్లి సంత వద్ద రద్దీ..! నిలిచిన రాకపోకలు..!!" అనే కథనం "సూర్య"లో రావడంతో అధికారులు స్పందించి పరిశీలించారు. సంత స్థలం కోదండ రామాలయం పక్కన ఉన్నా నిర్వాహకులు సరైన ఏర్పాట్లు చేయక పోవడంతో వ్యాపారాలు ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారికి ఆనుకొని దుకాణాలు పెట్టడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని గుర్తించి వచ్చే వారం నుంచి ట్రాఫిక్ కు అంతరాయం జరగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయించారు. రహదారికి దూరంగా దుకాణాలను ఏర్పాటు చేస్తూ సంతకు వచ్చే వారి వాహనాలకు కూడా పార్కింగ్ సదుపాయం కలిపిస్తే ఇబ్బంది ఉండదని గుర్తించారు. దీనితో ఇల్లందు - కొత్తగూడెం ప్రధాన రహదారిలో తిరిగే వాహనాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఎంపీడీఓ, ఎస్సై తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

# మండలంలో కొనసాగుతున్న డిజిటల్ క్రాఫ్ సర్వే

## సర్వేను పరిశీలించిన కొత్తగూడెం డివిజన్ ఏడిఓ నరసింహారావు



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** మండల వ్యవసాయ అధికారులు గత కొన్ని రోజులుగా రైతుల పంట పొలాలను డిజిటల్ క్రాఫ్ట్ సర్వే నిర్వహిస్తున్నారు. సోమ వారం మండలంలో కొనసాగు తున్న డిజిటల్ క్రాఫ్ సర్వేను కొత్తగూడెం డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఉల్లోజు నరసింహారావు పరిశీలించారు. మండల క్లస్టర్ల పరిధిలోని వెంగన్నపాలెం,మాచినపేట,కాకర్ల గ్రామాల్లో ఏడిఓ నరసింహరావు,మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ తో కలిసి డిజిటల్ సర్వే జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నరసింహారావు ఏఈఓ లతో మాట్లాడుతూ డిజిటల్ క్రాఫ్ సర్వే పకడ్బందీగా జరగాలని,తప్పులకు అవకాశం లేకుండా చూస్తు సర్వే త్వరగా పూర్తిచేయాలని పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు గౌస్, గోపికృష్ణ, సరిత, విజయభాను, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా ప్రత్యేకంగా ఆన్లైన్ తరగతులు

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం ఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్)-** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకునే బాల బాలికలకు చదువుతోపాటు కంప్యూటర్ ద్వారా మేధాశక్తి, వారిలో దాగివున్న ప్రతిభను పెంపొందించుకోవడానికి ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం పీఎంఆర్సి భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయడానికి కొనుగోలు చేసిన కంప్యూటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు కంప్యూటర్ ద్వారా వారి మేధాశక్తిని పెంపొందించుకోవడానికి 5వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా ప్రత్యేకంగా ఆన్లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్ బేస్ లెవెల్, ఎక్సెల్ వర్డ్స్, మెయిల్స్, టైపింగ్, గేమ్స్, పజిల్స్, మైన్స్ పార్క్ ప్రోగ్రాం, పెయింటింగ్స్, కార్టూన్స్ , ఇతర కంప్యూటర్ నాలెడ్జ్ కి సంబంధించిన అంశాలు కంప్యూటర్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 90 కంప్యూటర్లు కంప్యూటర్లు లేని పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని, ఏ పాఠశాలకు కంప్యూటర్లు అందిస్తున్నామో పాఠశాల పేరు, గ్యారెంటీ కార్డు అందించి ఆ పాఠశాల కంప్యూటర్లు నిర్వహించే ఉపాధ్యాయులచే రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశిస్తూ విద్యార్థినీ, విద్యార్థులు అందరికీ కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు రాజేష్, శేఖర్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండల పరిధిలోని ముత్తగూడెం, కుప్పెనకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యా ర్థులకు రక్షిత్ ఫౌండేషన్ ఆధ్వ ంలో ఫౌండర్ కోట జాన్ ఆధ్వర్యంలో 9, 10 వ తరగతి విద్యార్థులకు కోట కిషోర్ బాబు, పంజి జైపాల్ కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. 10 వ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకా శాలు,పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవలం భించలిసిన పద్దతులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గొప్ప తనం వంటి అంశాలు పై అవగాహన కల్పించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహా నరావు మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందే హంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురి ంచి తెలియచేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు కే కే రావు, రవికుమార్, ప్రశాంత్ కుమార్, మల్లిక్, ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటేలో మన్విత్‌కు గోల్డ్ మెడల్

**–అభినందించిన విశ్వశాంతి ఉపాధ్యాయులు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఈనెల 9వ తేదీన వరంగల్ జిల్లా నర్సంపేట లో జరిగిన "నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ " పోటీలలో స్థానిక విశ్వశాంతి విద్యాలయం కు చెందిన 6వ తరగతి విద్యార్థి బోర్రా మన్విత్ కటా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా విశ్వశాంతి ఉపాధ్యాయులు సోమవారం మన్విత్ ను అభినందించారు. ఈనెల 2వ తేదీన ఖమ్మంలో జరిగిన కరాటే పోటీలో మన్విత్ సిల్వర్‌మెడల్ సాధించాడు. స్థానిక లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ నిర్వాహకులు వి. పిచ్చయ్య వద్ద మన్విత్ శిక్షణ పొందుతున్నాడు. కరాటే మాస్టర్ పిచ్చయ్యకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కరాటే లో అతి చిన్న వయసులోనే( 2 వ తరగతి) ఈ విద్యార్థి బ్లాక్ బెల్ట్ సాధించడం విశేషం. మన్విత్ కరాటే లో ఇప్పటి వరకు 25 వరకు గోల్డ్, సిల్వర్, మెడల్స్ సాధించటం విశేషం.

## సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 15 న సేవాలల్ జయంతి సందర్భంగా అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించాలని అదే రోజు జాతీయ పండుగ గా గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని కామేపల్లి మండల తహసీలదార్ గారిని కోరడమైనది అనంతరం కులపెద్దలు కలిసి సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించి మన కట్టు బొట్టు వేషధారణ లంబాడిల నృత్య ప్రర్శనలతో రంగ రంగ వైభోగంగా నిర్వహించాలని నిర్ణయించడమైనది ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ రామారావు నాయక్ రాందాస్ నాయక్ హోర్జన నాయక్ లక్ష్మణ్ నాయక్ రాములు నాయక్ సీతారాం నాయక్ కిషన్ నాయక్ సుమన్ నాయక్ గురు గారు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.,

## చింతకాని మండల అభివృద్ధి అధికారిగా సి.హెచ్ శ్రీనివాసరావు.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సిహెచ్ శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ చే నియమించబడి సోమవారం చింతకాని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు విధులలో చేరడం జరిగినది. గత కొద్దికాలంగా చింతకాని మండల పరిషత్ అభివృద్ధి ఇన్చార్జిగా బోనకల్ ఎండిఓ ఆర్ రమాదేవి బాధ్యతలు నిర్వహించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగులు వితరణ

**వైరాసూర్యమేజర్ న్యూస్::–**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సౌభాగ్య లక్ష్మి మనవడు ప్రణవ్ సాయి ముప్పా మాధవి కృష్ణారావు దంపతుల కుమారుడు (USA) పుట్టినరోజు సందర్భంగా వైరా మండలం సోమవారం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు నోట్ పుస్తకాలు బ్యాగులు ఎరేజర్స్ స్కేల్స్ పెన్నులు అందించారు ఈ సందర్భంగా అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా మనవడు పుట్టినరోజు న విద్యార్థులకు చదువుకు సంబంధించిన సామాగ్రి అందజేయటం నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు మండ లం లో అనేక పాఠశాలలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో మౌలిక సదుపాయాలు బెంచీలు యూనిఫామ్ డ్రెస్సులు పిల్లలు కావలసిన ఆట వస్తువులు అందించామని తెలిపారు వైరా లయన్స్ క్లబ్ గత 18 సంవత్సరాలుగా అనేక మంది విద్యార్థిని విద్యార్థులకు అండగా ఉంటూ వారి చదువులకు తోడ్పడు అందించామని



ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు పులికృష్ణార్జునరావు చెరుకూరి శ్రీనివాసరావు కేతినేని రామ్ గోపాల్ రావు వై బుచ్చి రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి సత్యవతి టీచర్లు డి శ్రీదేవి జాకీర్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు ఆర్ అండ్ బి చర్యలు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**





ఇటీవల ఖమ్మం నగర శివారులోని ధంసలాపురం బ్రిడ్జి వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలసి ఖానాపురం హవేలీ, ట్రాఫిక్ పోలీసులు సోమవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. వంతెనపై రోడ్డు ప్రమాదాల గల కారణాలు విశ్లేషించారు. వంతెన ఇరువైపులా ప్రమాద సూచిక బోర్డులతో పాటు వంతెన పై రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్స్ బోర్డులు, డీప్ కర్వు బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వార వేగాన్ని నియంత్రిస్తూ ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ ... నగరంలో పలు ప్రాంతాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ర్యాష్ డ్రైవింగ్ తో వేగ నియంత్రణ కోల్పోవడంతో పాటు వంతెన కర్వు ఉన్న చోట సరియైన అంచనా వేయకపోవడం, మద్యం మత్తులో వాహనాలను నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వాహనదారులు ఖచ్చితంగా డ్రైవింగ్ సమయంలో అవగాహన, అప్రమత్తంగా వుంటే సురక్షితమైన ప్రయాణానికి దోహదపడుతుందని అన్నారు.కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఇ జి. చంద్రశేఖర్, ఏఈ ప్రవీణ్, ఖానాపురం హవేలీ ఇన్స్‌పెక్టర్ రడం భానుప్రకాశ్, ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయాలు.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం బోనకల్ ప్రధాన రహదా రిలో నిత్యం పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. సోమవారం పందిరిపల్లి గ్రామం వద్ద శివాలయం సెంటర్ లో ఆటో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో యువకు లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం శివాలయం దగ్గర వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఆటోను ఢీకొన డంతో ప్రమాదం జరిగిందని అన్నారు. గాయాల పాలైన యువకులను 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు కేవలం హెల్మెట్ ధరించడం వల్లనే గారితో బయటపడినట్లు స్థానికులు చెప్తున్నారు.

## అబ్దుల్ కలాం జాతీయ అవార్డు అందుకున్న:- గౌరవరపు జగదీష్




**వైరాసూర్యమేజర్ న్యూస్::**

సైంటిస్ట్ పితామహుడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుకి గౌరవరపు జగదీష్ ఎంపికయ్యారు ఈనెల 9న హైదరాబాదులోని శ్రీ త్యాగరాయ ఆడిటోరియం సుబ్బారావు కళావేదికలో అవార్డు అందుకున్నారు ప్రజల్లో సామాజిక చైతన్యం తెస్తూ నిరుపేద కులాల హక్కుల కోసం పోరాడుతున్నందుకు గాను ఐ ఎస్ ఓ జాతీయ గుర్తింపు పొందిన తెలుగు కళా రత్నాల సాంస్కృతిక సేవా సంస్థ వారు ఆయన్ని డాక్టర్ అబ్దుల్ కలాం జాతీయ అవార్డుకి ఎంపిక చేశారు సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ ఉలవలపూడి వెంకటరత్నం సీఈవో ఎం రత్న కుమార్ చేతుల మీదుగా శాలువాతో సత్కరించి అవార్డు బహుకరించారు భారతీయ జనతా మజ్దూర్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు గౌరవ అతిథిగా పాల్గొన్న ఈ సభలో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో సేవ చేసిన 22 మందికి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీకేఆర్ సేవా సంస్థ రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు భారతీయ మద్దూర్ సెల్ తెలంగాణ నాయకులు డి శ్రీనివాసరావు, ఎస్ శివకుమార్, బి సీతాలక్ష్మి, ఎన్ నిర్మలమ్మ కర్నే గోపాలరావు, ఎం హరి, బి భాస్కర్,సయ్యద్ భాష, పాల్గొన్నారు.

## డ్రంకెన్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఎనిమిది మందికి రెండు రోజులు జైలు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖానాపురం హవేలీ పోలీసులు చేపట్టిన డ్రంకన్ అండ్ డ్రైవ్ లో తనిఖీలో పట్టుబడిన ఎనిమిది మంది వాహనదారులకు రెండు రోజులు జైలు శిక్ష , ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయధికారి వై. బిందుప్రియ తీర్పు వెల్లడించారని ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.

ఇటీవల ఖానాపురం హవేలీ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డ వారిని కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం వారిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచామని తెలిపారు. ఎనిమిది మందికి రెండు రోజులు జైలు శిక్ష విధించడంతో పాటు రెండు వేల రూపాయలు జరిమానా విధించారు. జైలు శిక్ష పడిన వారిలో యండి. ఇమ్రాన్ ఖాన్, వీరాబాబు, టి. నాగభాశావ, టి.శ్రీనివాస్, నరసింహ , మిధున్, రాజు, క్రిష్ణరావు వున్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగులతో చర్చించిన కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో): దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు తమ సమస్యలు తెలుపుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వినతి పత్రాన్ని అందించి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు ఆటో స్టాండ్ ఒకే సంఘానికి కాకుండా వివిధ సంఘాలకు లేదా టెండర్ రూపంలో ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో బిజీ సెంటర్ లలో స్ట్రీ టీ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని, పేద, దివ్యాంగ మహిళలకు కూడా టీ స్టాల్స్ కేటాయిస్తామని, వివరాలు అందించాలని సూచించారు. దివ్యాంగుల కుటుంబ పరిస్థితులను, స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే ఇందిరమ్మ ఇండ్లలో కూడా దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా విడతల వారీగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. స్వయం ఉపాధి క్రింద యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి గల దివ్యాంగుల పేర్లు, దరఖాస్తులు అందించాలని, మహిళలు ఎవరైనా ఉంటే మహిళా శక్తి క్రింద అందిస్తామని, పురుషులకు ఇతర పథకాల క్రింద, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల గ్రౌండింగ్ కంటే ముందే దివ్యాంగులు ఏర్పాటు చేసే వ్యాపారం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్రింద మహిళలకు వ్యాపారాలు చేయడం పట్ల శిక్షణ అందిస్తున్నామని, ఆసక్తి గల దివ్యాంగులు ఉంటే వారికి కూడా లాభసాటిగా వ్యాపారాలు చేయటం, అవసరమైన అనుమతులు, పెట్టుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటు చేశామని, దివ్యాంగుల సహాయార్థం ప్రత్యేకంగా సిబ్బందిని సైతం నియమించడం జరిగిందని అన్నారు. నగరంలో వచ్చే మాల్స్, ఇతర నిర్మాణాలకు కూడా ర్యాంపులు ఉంటేనే అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, ఉపాధి కల్పనకు గల అవకాశాలపై దివ్యాంగులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, దివ్యాంగులు, పాల్గొన్నారు.

---

### ఎస్బిఐటి కళాశాలలో ఘనంగా ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్

# రెండు తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి పోటీలు













ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్: విద్యార్థుల /ప్రతిభను వెలికితీతలో భాగంగా 2016 నుండి ఐ.బి.ఓ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాథ్స్ , ఇంగ్లీష్ , సైన్స్ , జనరల్ నాలెడ్జ్ , పెయింటింగ్ , కంప్యూటర్ సబ్జెక్టులకు ఒలంపియాడ్ పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారు 2024 - 25 విద్యా సంవత్సరంలో రెండు ఉభయ రాష్ట్రాలలో ప్రథమ స్థాయి పరీక్షలు నిర్వహించగా దాదాపుగా 1500 పాఠశాలలు పాల్గొనడం జరిగింది . ప్రథమ స్థాయి పరీక్షల్లో విజయవంతంగా నిలిచి 1500 మంది విద్యార్థులకు రెండో స్థాయి పోటీలను స్థానిక ఖమ్మం ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు . రెండవ స్థాయి పోటీలో నిలిచిన వారికి మార్చి 6 , 2025న హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి ఆడిటోరియం నందు నిర్వహించబోవు రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధాన ఉత్సవం రోజున బహుమతులు ప్రధానం చేయబడతాయి అని సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ తెలిపారు . రెండు రాష్ట్రాలకు సంబంధించిన పోటీ పరీక్షలు ఖమ్మంలో జరగటం పట్ల ఆనందం వ్యక్తం పరిచారు . విద్యార్థి దశలోనే ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం విద్యార్థులు భవిష్యత్తులో వారు పాల్గొనబోవు పోటీ పరీక్షలకు ఇప్పటినుండి సిద్ధం కావడానికి వారిలో మనోధైర్యాన్ని మరియు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించినందుకు ఎంతో ఉపయోగపడుతుందని అని అన్నారు . విద్యార్థులు ఇలాంటి ఇంకా ఎన్నో పోటీ పరీక్షలు పాల్గొనాలని తద్వారా వారికి మంచి జ్ఞానం తో పాటు సులభంగా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం, ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలు పొందడానికి దోహదపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు రాష్ట్ర ఇన్చార్జిలుగా పని చేసినటువంటి కావ్య , దివ్య , షేక్ నహీం అక్బర్ , గణేష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐబిఒ డైరెక్టర్ రామకృష్ణ మరియు వివిధ స్కూల్ యాజమాన్యాలు మరియు ఐబిఒ సిబ్బంది పాల్గొన్నారు.

---

### ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో

## తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఖమ్మం (సూర్య బ్యూరో): నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యలమందల జగదీష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యుల ందరూ తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరుపున నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సభ్యులు దయాకర్ రెడ్డికి శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చల్లా కృష్ణ ఆధ్వర్యంలో దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు





ఖమ్మం (సూర్య బ్యూరో): 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా కృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ ను నిర్వహించారు. శాలువాతో దయాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### తుంబూరు దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



తల్లాడ సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, దుండేటి కేశవరెడ్డి హాజరై దయాకర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి కేక్ కట్ చేసి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల సమస్యలు నిరంతరం పరిష్కరిస్తున్న ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు తల్లాడ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజన కళాకృతుల చిత్రాలను గోడలపై చిత్రీకరించాలి

## -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్





**భద్రాచలం ఐటీడీఏ, సూర్య(మేజర్ న్యూస్)-**
ఆదివాసి గిరిజన తెగల సంస్కృతితో పాటు వారి జీవన విధానం నకు సంబంధించిన కళాకృతుల చిత్రాలను అందంగా గోడలపై చిత్రీకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియం లోపల ముఖద్వారం వద్ద గిరిజన కల్చర్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించారు. పెయింటింగ్ చిత్రాలను చిత్రీకరించే క్రాఫ్ట్ టీచర్లకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులకు మ్యూజియం లోపలికి ప్రవేశించక ముందే గిరిజన కల్చర్కు సంబంధించిన కళాఖండాలు ఆకర్షించే విధంగా ఉండాలని ఆ విధంగా పెయింటింగ్ రూపంలో వారి జీవన విధానాలు, గిరిజన మహిళల దుస్తుల అలంకరణ, కట్టు, బొట్టు, గిరిజన రైతుల పంటల సాగు, వారి కులవృత్తి, పూజా విధానం, అన్ని తెగల గిరిజనుల పండుగలు వారి ఇల వేల్పుల దేవత మూర్తుల చిత్రాలు ఆకట్టుకునేలా చిత్రీకరించాలన్నారు. చిన్నపిల్లలు ఆడుకునే బాక్స్ క్రికెట్ గ్రౌండ్ విశాలంగా 20 రోజులలో పూర్తిస్థాయిలో నిర్మాణం కావాలని పనులు త్వరితగతిన ప్రారంభించాలని స్పోర్ట్స్ అధికారి గోపాల రావుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, క్రాఫ్ట్ టీచర్లు బేబీ సునంద, సరస్వతి, రాంబాబు, మూర్తి, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు

**-ప్రోత్సహిస్తున్న సిండికేట్ వ్యాపారులు**
**-గ్రామాలలో ఎనీ టైం మద్యం,-మద్యం అంతా కల్తీనే..**
**-యువతపై పడుతున్న మద్యం ప్రభావం**
**-కన్నెత్తి చూడని ఆబ్కారీ శాఖ అధికారులు**



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండలంలో అందుబాటులో మద్యం బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న వ్యాపారులు పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సిండి"కేటు"దార్ల హవా.. అంతా కల్తీ మద్యమే కొనసాగుతుంది. ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి అమ్మకం చేసినా పట్టించుకునే నాథుడు లేక మద్యం ప్రియులు అవస్థలు పడుతున్నారు. సిండికేటు దారులు నిర్ణయించి ధరలే అమ్మకాలు చేస్తుండటంతో మద్యం ప్రియుల జేబులకు చిల్లు పడుతున్నాయి. టేకులపల్లి మండలంలో సిండికేటు దారుల ఆడింది ఆటగా, పాడిందే పాటగా కొనసాగుతుంది. ఏ పని చేయాలన్నా అనుమతి ఉండాలి. ఏది పెట్టాలన్నా లైసెన్సు ఉండాలి కానీ.. ఇక్కడ అవసరం లేనిది అంటే బెల్ట్ దుకాణమే అని అనిపిస్తుంది. నియమాలు, నిబంధనలు, ఎవరితో సంబంధం, ఏవీ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడమే ఈ సిండికేటు వ్యవహారం. టేకులపల్లి మండలంలో వందల సంఖ్యలో గొలుసుకట్టు దుకాణాలు (బెల్ట్ షాపులు) ఉన్నాయంటే వాస్తవం అర్ధం అవుతుంది. అవి నిరంతర సేవలు మద్యం ప్రియులకు సేవలు అందిస్తున్నా, ధరల విషయానికి వస్తేనే జేబుకు చిల్లు పడుతుందని అర్ధం అవుతుంది. ఒక బాటిల్కు ఎమ్మార్పీ ధర కంటే రూ.70 అధనంగా చెల్లించాల్సి వస్తుందని మద్యం ప్రియులు వాపోతున్నారు. ఇల్లందు, టేకులపల్లి మండలాల్లో కలిపి ఇరువై వరకు మద్యం దుకాణాలు ఉన్నా వాటిలో మద్యం ప్రియులకు అవసరం ఉన్న మద్యం లభించదు. వారి అవసర నిమిత్తం ఏర్పాటు చేసుకున్న గోదాములో గొలుసుకట్టు (బెల్టిపుల)కు సరఫరా చేసేందుకు నిల్వలు ఉంచి అక్కడే ప్రజా అవసరమైన మద్యం పెట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక్కో బాటిల్కు రూ.20 అధనపు రేటు పెట్టి అమ్మితే బెల్ట్ దుకాణ దారులు మరింతి కలిపి మరో ఏకంగా రూ.70 వరకు విక్రయిస్తున్నారు. ఒక మద్యం చేసేందుకు నిల్వలు ఉంచి అక్కడే ప్రజా అవసరమైన మద్యం పెట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక్కో బాటిలు రూ.20 అధనపు రేటు పెట్టి అమ్మితే బెల్ట్ దుకాణ దారులు మరింతి కలిపి మరో ఏకంగా రూ.70 వరకు విక్రయిస్తున్నారు. ఒక మద్యం ప్రియుడు ఉన్న వైన్ దుకాణానికి వెళ్లి తనకు అవసరం ఉన్న మద్యం అడిగితే దొరకని పరిస్థితి ఉండగా, అదే మద్యం బెల్ట్ షాపుల్లో లభ్యం కావడం విశేషం. అది కూడా ఇష్టారాజ్యమైన ధరకు లభిస్తుంది. అదే వైన్ దుకాణాల్లో బడా, చోటా నాయకులకు వారు అనుకున్న మద్యం లభిస్తున్నా, సామాన్యులు కావాలంటే ఆ మద్యం అక్కడ లభించని పరిస్థితి. ఇంతా జరుగుతున్నా ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం తమకేదీ తెలియదన్నట్లు వ్యవహరించడం విశేషం. ఇదిలా ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మద్యం దుకాణాల్లో లభ్యం కావాల్సిన మద్యం ఇతర జిల్లాల నుంచి వచ్చిన మద్యం అమ్మకం జరగడం ఇక్కడి విశేషం. ముఖ్యంగా కారేపల్లి నుంచి టేకులపల్లి మండలంలోని సులానగర్లో విచ్చలవిడిగా అమ్మకాలు జరుతున్నాయన్న వినికిడి మొదలైంది. అడపాదడపా దాడులు చేసి ఆబ్కారీశాఖ అధికారులు ఇతర జిల్లాల మద్యం స్వాధీనం చేసుకొని చేతులు దులుపుకున్న సంఘటనలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అక్కడ అమ్మిన వ్యక్తులే ఆబ్కారీ అధికారులకు సమాచారం ఇచ్చి పట్టించడంతో -ఆంతర్యం కూడా అర్ధం కాని పరిస్థితి నెలకొంది. విచ్చలవిడిగా బెల్టిపాపులు ఉన్నాయని తెలిసినా ఆశాఖ అధికారులకు కనివిప్పు కలగకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. సిండికేటు వ్యవస్థ ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరగగొట్టే విధంగా దోపిడీ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా మద్యం విషయంలో సామాన్యుడే అధనపు సొమ్ము చెల్లించి నష్టపోతున్నారే తప్ప వ్యాపారులు మాత్రం ఎవరూ నష్టపోని పరిస్థితి నెలకొంది. టేకులపల్లి మండలంలో అధిక ధరలపై గతంలో ఆందోళనలు చేసి వైన్ దుకాణాలను ధ్వంసం చేసిన సంఘటన లేకపోలేదు. ఇదిలా ఉండగా మినీ మేడారం జాతరను పురస్కరించుకొని పల్లెల్లో గుడుంబా గుప్పుమంటుంది. ఇది అధను చూసుకొని బెల్లం వ్యాపారులు ఇష్టారాజ్యంగా అమ్మవార్ల పేరు చెప్పి బెల్లం వ్యాపారం చేస్తున్నారు. సామాన్యానుని నడ్డి విరిచే సిండికేటుగాళ్ల చెర నుంచి తమకు నష్టం జరగకుండా కాపాడాలని మద్యం ప్రియులు వేడుకుంటున్నారు.

# యువతీ, యువకులకు ఈనెల 12న జాబ్ మేళా

## -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం ఐటీడీఏ, సూర్య(మేజర్ న్యూస్)-**
సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రా చలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 12న జాబ్ మేళా నిర్వహిస్తు న్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో నేరుగా ఉపాధి కోసం మెడ్ ప్లస్, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు, గిరిజన నిరుద్యోగ యువతకు ఐటిసి ప్రథమం సంస్థ ద్వారా బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ లను రెండు నెలల ఉచిత భోజన వసతి తో పాటు శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్హతలు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ, డిప్లొమా, పీజీ మరియు బీటెక్ చదివి ఉండవలెనని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకి హాజరు కాగలరని, పూర్తి సమాచారం కొరకు 8179925586, 6302608905 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# తల్లాడ మండలంలోని ప్రతి పంచాయతీని టీబి రహిత పంచాయతీ గా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్**
తల్లడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అంబేద్కర్ నగర్ పంచాయతీలో టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించి టీబీ వ్యాధి లక్షణాలున్న వారి నుంచి కల్లె నమూనాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ తల్లాడ మండలంలోని ప్రతి పంచాయతీని టీబి ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం టీబీ నిర్మూలన విభాగంలోని టీబీ చికిత్స సూపర్వైజర్ సురేష్ ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్ వైద్య సిబ్బంది సహకారంతో పనిచేస్తున్నారని తెలియజేశారు అలాగే అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీని టీబీ ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం కృషి చేస్తున్నారని అందుకు ప్రజలు టీబీ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని టీబీ రాకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు గురించి వివరించారు టీబీ వ్యాధికి సంబంధించిన మందులు పరీక్షలు పూర్తి ఉచితంగా ప్రభుత్వ అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య ,హెల్త్ విజిటర్ భద్రమ్మ ఆశా కార్యకర్త సునీత అంగన్వాడి ఆయమ్మ పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలో లోని మీనవోలు గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ తాను నడిపే ట్రాక్టర్ కింద పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై పి.వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, మైలవరం కి చెందిన వేముల లక్ష్మయ్య (45). సోమవారం ఉదయం ట్రాక్టర్ నడుపుకుంటూ ఎర్రుపాలెం నుండి మధిర వెళ్లే క్రమంలో మీనవోలు సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మట్టి కుప్పను ఎక్కడంతో డ్రైవింగ్ సీట్లో ఉన్న లక్ష్మయ్య ఎగిరి కింద పడటంతో ట్రాలీ టైర్ తన మీదగా పోవడంతో వెంటనే అక్కడికక్కడే మృతి చెందాడని మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారన్నారు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నర్సంపేట కరాటే ఛాంపియన్షిప్ లో వైరా విద్యార్థుల ప్రతిభ

**వైరాసూర్యమేజర్ న్యూస్::**



వైరానిన్న ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట లో జరిగిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాం పియన్షిప్ లో వైరా కరాటే మాస్టర్ రఘు విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్ మెడల్ సిల్వర్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ కరాటే అనేది ఒక యుద్ధ కళని, పూర్వకాలంలో ప్రజలు తమను తాము రక్షించుకోవడానికి చేసే సాధనాలలో ఒకటని అన్నారు. కరాటే లో వైరా విద్యార్థులు సాధించిన ప్రతిభను గూర్చి తెలుసుకున్న ఉన్నతాధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు కరాటే మాస్టర్ రఘును అభినందించారు.

## నగర పాలకంలో ప్రజావాణి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**




సోమవారం ప్రజావాణి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ పి శ్రీజ ప్రజల వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వచ్చిన వినతులని త్వరగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.ప్రజావాణి కోసం వచ్చే అభ్యర్థులు అందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను అదే రోజు పరిష్కరించేలా అన్ని డిపార్ట్మెంట్స్ చొరవ తీసుకొని పనిచేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగినది

## తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి, పొంగులేటి మేనల్లుడు తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శీనన్న రాష్ట్ర మంత్రివర్యులు కావడంతో దయాకర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పొంగులేటి అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటూ కార్యకర్తలను కాపాడుతూ, ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి తగువిధంగా సహాయం చేస్తున్న వ్యక్తి, నన్ను వ్యక్తిగతంగా ప్రత్యేకంగా ఒక సోదరుని లాగా భావించి పార్టీకి వెన్నుదన్నుగా ఉంటున్న మంచి మనసు గల దయాకర్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా, ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జున్, మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య,మేకల మహేష్, పాటిబండ్ల ప్రసాదు, భూక్య నాగేంద్రబాబు దొడ్ల వెంకన్న బండి లక్ష్మీనర్సు బాదావత్ నాగరాజు, బండి ఉపేందర్, రాయల నాగ శంకర్, పగిడిపల్లి రాములు, చల్ల మల్లయ్య మామిళ్ళ చిన్న నరసయ్య, గుగులోతు రవి, పల్లపు ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

**– పక్షాల మహా ధర్నాను జయప్రదం చేయాలి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు అన్నారు.ప్రజా ప్రయోజనాలకు రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ను సవరించి రాష్ట్రానికి న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. వామపక్ష ప్రజాసంఘాల పిలుపు మేరకు ఈరోజు హైద్రాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహ ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ పెనుబల్లి మండలం ప్రజాసంఘాల నాయకత్వం ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుటకు చలో హైదరాబాద్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గాయం తిరుపతి రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దోపిడిదారులకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలకు నిధులను తగ్గించి ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు. బడ్జెట్ రాబట్టడానికి ప్రజలపై భారాలు వేసేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఆహార భద్రతకు నిధులు తగ్గించి తూట్లు పొడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటల మద్దతు ధర కల్పించేందుకు, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ ను సవరించి దేశ ప్రజల ప్రయోజనాలను రాష్ట్రాల అవసరాలను గుర్తించి తగిన విధంగా బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు ఇచ్చి కేంద్ర ప్రభుత్వ వివక్షతను మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చెమట విశ్వనాథం, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు భూక్య ప్రసాద్, సిఐటియు జిల్లా నాయకులు గుడిమెట్ల బాబు, రైతు,కార్మిక యువజన సంఘల నాయకులు కుంజా రాములు,తడికమళ్ళ చిరంజీవి, చలమాల అఖిల్, వెంకటేశ్వరరావు, వీరస్వామి తదితరులు పాల్గున్నారు.

## నోట్ బుక్స్ పంపిణీ చేసిన విద్యాకమిటి చైర్మన్ నీలమ్మ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని అన్నవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తాకాలను,పెన్నులను విధ్యాకమిటీ చైర్మన్ చెల్లా. నీలమ్మ,సీతమ్మ చేతుల మీదగా అందించారు.సీతమ్మ కుమారుడు ఆర్మీ జవాన్ శ్రీనివాస్ గత ఏడాది క్రితం మృతి చెందడంతో ఆయన పేరున పలు సేవాకార్యక్రమాలు నిర్వహించను న్నారు.శ్రీనివాస్ ఆత్మ చేకూరాలని భావిస్తూ సోమవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు,పరీక్ష అట్టాలు అందించి సేవాకార్యక్రమాలు ప్రారంభించారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్యుత్ రావు మాట్లాడుతూ..మునుముందు మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

## చిన్నగోపతి ఆంబోతుకు అంత్యక్రియలు..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండలంలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన ఆంబోతు (ఎద్దు)(20) అనారోగ్యంతో మృతి చెందిన అంబోతుకు సోమవారం అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు.గత18 సం,,క్రితం ఆనాటి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ ఆద్వర్యంలో చిన్నగోపతి గ్రామానికి మంజూరైన ఆంబోతుగా అచ్చువేశారు.ఆనాటి నుండి నేటివరకు దాని సంతానం సుమారు 6 దూడ్ల ను ఆంబోతు గా ఉపయోగపడతాయని గుర్తించి చుట్టుపక్కల గ్రామస్తులు తీసుకెల్లారు.గత రెండ్రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందడం తో దానిని చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపించ్చారు.గ్రామ పెద్దలు,చిన్నలు సహకారంతో మేళతాళాలు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.



## మహాశివరాత్రి సందర్భంగా జాయింట్ వీల్ నిర్వహణ పాట 23 లక్షల 70 వేలు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మధిర శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవస్థానం నందు జరిగే మహాశివరాత్రి వేడుకలలో జాయింట్ విల్ నిర్వహణకు వేలం పాటలు సోమవారం శివాలయ ప్రాంగణంలో మధిర తాసిల్దార్ రాంబాబు అధ్యక్షతన దేవాలయం ఈవో వేలం పాటను నిర్వహించారు. ఈ జాయింట్ విల్ వేలం పాటలు పాల్గొనవలసిన వారు ఒక లక్ష రూపాయలను డిపాజిట్ వేలంపాటలో పాల్గొన్నారు. గత సంవత్సరం ఈ జాయింట్ విల్ పాట 22 లక్షలకు పాడగా ఈ సంవత్సరం జాయింట్ వీల్ నిర్వహణ పాటను 23 లక్షల 70 వేలకు మొగిలి నరసింహారావు పాడుకున్నట్లు దేవాలయ ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు తెలిపారు. భక్తులు స్వామివారికి సమర్పించే కొబ్బరి చిప్పల సేకరణ కోసం ఎన్ రామారావు 31 వేలకు పడుకున్నారు . భక్తులకు ప్రసాదంగా అందించడానికి లడ్డు, పులిహోర పాటలో ఎవరో పాల్గొనక పోవడంతో ఆ కాపాడను వాయిదా వేశారు.ఇట్టి బహిరంగ వేళము పాట నందు మధిర తహసిల్దార్ ఆర్. రాంబాబు , దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు , పత్రికా ప్రతినిధులు, భక్తులు, టెండర్ దారులు మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# మహా ధర్నాకు తరలిన ప్రజా సంఘాల నాయకులు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 10)కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నా కారేపల్లి మండల ప్రజాసంఘాల నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కేంద్ర బడ్జెట్‌లో సరైన కేటాయింపులు జరపలేదని, కార్పొరేట్లకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు.దేశ అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, బడ్జెట్ ప్రజలకు అనుకూలంగా సవరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో మహా ధర్నాకు వెళు _న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జబ్బ వెంకటలక్ష్మి,వై.రాధ, ధ్యిదా మంగ, కల్లేపల్లి.కోటమ్మ, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం,ఐద్వా కార్యదర్శి కొండబోయిన ఉమావతి, కల్తి అరుణ, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు,నాయకులు కరపటి అరుణ, ఎస్కే సైదులు,పండగ కొండయ్య, కరపటి సీతారాములు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు



# రవీంద్రభారతిలో జరిగిన టాలెంట్ టెస్ట్‌లో భాస్కర విద్యార్థుల ప్రతిభ

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-

అక్షర నిర్మాణ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన జీకే టాలెంట్ టెస్ట్ మరియు స్పెల్బీ పరీక్షలలో మండల పరిధిలోని మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను రాష్ట్ర స్థాయి అవార్డులను పొందారని కరస్పాండెంట్ బి సూర్యనారాయణ డైరెక్టర్ వెంకటేశ్వరావు తెలిపారు.టాలెంట్ టెస్ట్ లో సీనియర్స్ విభాగంలో పాల్గొని బహుమతి పొందిన వేములకొండ వెంకట కృష్ణ,పింగళి భువనేశ్వర్ రెడ్డి, బయలుపాటి అజయ్ కుమార్,చీరాల నిషాంత్ జూనియర్స్ విభాగంలో ఎస్ కే ఆసిఫ్,బొగ్గుల అశ్విత రెడ్డి,శీలం గౌరీ ప్రియ వేపూరి ప్రణీత ఉత్తమ స్థానంలో నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కవి, గాయకుడు జయరాజు, ప్రముఖ రచయిత తెలంగాణ అవార్డు యశ్పాల్ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు తీసుకున్నారు.హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఈ అవార్డు ఫంక్షన్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిలను శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ భట్లపెనుమర్తి సూర్యనారాయణ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, ప్రిన్సిపల్ వైస్ శ్రీదేవి, ఇబ్రహీం,తదితర ఉపాధ్యాయులు అభినందించారు.




# జ్ఞాపకాల పొదరిల్లు ఫోటోగ్రఫీ రంగం

## -మేయర్ పూన కొల్లు నీరజ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్య వర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమం సోమవారం భక్త రామదాసు కళాక్షేత్ర లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ నీరజ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగం సామాజిక మధ్యమాలతో పాటు అనునిత్యం అందుబాటులో ప్రతి ఒక్కరి జ్ఞాపకాల పొదరిల్లుగా మారిందని ఫోటో వర్తమానాన్ని భవిష్యత్తులో చూపే ఒక సాధనం మారే విధంగా ప్రతి ఒక్కరూ ఫోటోగ్రఫీ అభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆమె ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై.హనుమంతరావు, కార్పొరేటర్ కమర్తపు మురళి,రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కే హుస్సేన్, కోశాధికారి మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కన్నె గుండ్ల అశోక్, నాగరాజు దేవర, ఎడిట్ పాయింట్ రమేష్ జిల్లా అధ్యక్షులు మరగాని వెంకట్, పిన్ని కనకారావు, తిరుపతిరావు, కే రఘు, కేవన్ బాబా అన్ని మండలాల పివిస్టీలు జిల్లా శాశ్వత సభ్యులు పాల్గొన్నారు.

# దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## -లింగాల రవికుమార్

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్



ఫిబ్రవరి 10 ఖమ్మం నగరం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ తుంబూరి దయాకర్ రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల కష్ట సుఖాలలో తోడుగా ఉంటూ ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని లింగాల అన్నారు.

# యాసంగి పంటలకు వారబందీ పద్ధతిలో సాగునీరు

వైరా టౌన్(సూర్య న్యూస్):-

వైరా ప్రాజెక్టు పరిధిలో వివిధ రకాల యాసంగి పంటలు వేసిన రైతులకు వారబందీ పద్ధతిలో సాగునీరు అందిస్తామని జిల్లా నీటిపారుదల శాఖ పర్యవేక్షణ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రస్తుతం వైరా ప్రాజెక్టు నీటిమట్టం క్రమేణ తగ్గుతున్నదని ముందుగా తెలియజేసిన ప్రకారం ఈనెల 12 నుండి సాగునీటిని విడుదల చేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ ఏప్రిల్ 10 వరకు 56 రోజులు కొనసాగుతుందని వెల్లడించారు.షెడ్యూల్ ప్రకారం వారబంది పద్ధతిన విడుదలయ్యే సాగునీటిని రైతులు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# ఘనంగా దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ముదిగొండ పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అభిమానులు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఎలక్ట్రికల్ స్కూటీ షోరూం ప్రారంభం



వైరా టౌన్(సూర్య న్యూస్):-

వైరా మెయిన్ రోడ్డు లో యూని యన్ బ్యాంక్,డిసిసిబి ప్రక్కన లక్ష్మి మోటార్స్ ఈవి షోరూంను లక్ష్మి మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రజనీకాంత్ సోమ వారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎలక్ట్రికల్ స్కూటీ లను అన్ని వర్గాల ప్రజల కు అందుబాటు ధరల్లో విక్రయాలు చేయాలన్న లక్ష్యంతో కంపెనీ వైరా పట్టణం లో నూతన బ్రాంచీని ప్రారంభించినట్లు రజనీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ సూత కాని జైపాల్,మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున రావు, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు,డాక్టర్ కాపా మురళీ కృష్ణ, సీనియర్ జర్నలిస్టు మేడా సూర్య ప్రసాద్,ఏదునూరి శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, అక్కిశెట్టి రవితేజ, మిట్టపల్లి రాఘవరావు.తదితరులు పాల్గొన్నారు.

# గింజుపల్లి భాస్కరరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఎన్టీఆర్ జిల్లా ఈర్లపాడు మండలం దొడ్డదేవరపాడు గ్రామం లో ఇటీవల గింజుపల్లి నిఖిల్ మరణించగా, నిఖిల్ తండ్రి గింజుపల్లి భాస్కర రావును మరియు తన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ కార్యక్రమంలో మధిర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, మధిర నియోజకవర్గ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వర రావు, చుంచు విజయ్, వెంకటేశ్వరరావు & తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలి!

-కొత్త రిక్రూట్మెంట్ చేపట్టాలి
- ఉద్యోగులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి
- ఆర్టిజన్ల కు ఏ పీ ఎస్ ఈ బి రూల్స్ కల్పించాలి
-ఐఎన్టియుసి విద్యుత్ ఉద్యోగుల సంఘం ఖమ్మం డివిజన్ జనరల్ బాడీ లో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులపై పని భారం ఎక్కువగా ఉందని నూతన రిక్రూట్మెంట్ చేపట్టి పని ఒత్తిడిని తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 ( ఐఎన్టియుసి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందపాటి సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొత్త లింగాల విద్యుత్ సబ్స్టేషన్ ముందు సోమవారం యూనియన్ జెండాను ఆవిష్కరించిన అనంతరం ధన లక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆ సంఘం ఖమ్మం డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో సత్యనారా యణ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ఉద్యోగు లందరికీ పెన్షన్ సౌకర్యం కల్పిం చాలని ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబి రూల్స్ కల్పి ంచాలని కోరారు. అన్ మ్యాండ్ వర్కర్స్ను ఆర్టిజన్లు గా గుర్తించా లని సబ్ స్టేషన్ లో ఆపరేటర్లను నియమించాలని సూ చించారు. ఈ కార్యక్రమ ంలో మరో అతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగుల తో పాటు ఉద్యోగులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం కొత్త లింగాల సబ్ డివిజన్ అధ్యక్షులుగా బోడ మంగ్యాజీ,( పధాన కార్య దర్శిగా చంద్రశేఖర్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి సీతారాం గోపాల్, జిల్లా కోశాధికారి ఆర్ సత్యనారాయణ ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ నాగేంద్ర కుమార్, వి యుగేందర్, రూరల్ డివిజన్ అధ్యక్ష కార్యద ర్శులు ఎస్కే దావూద్, జి రామారావు అన్ మ్యాండ్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంపై అవగాహన కార్యక్రమం







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిరుమలాయపాలెం, పిండిప్రోలు,కొక్కిరేణి గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారు బడి పిల్లలకు అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలని గురించి సోమవారం చక్కటి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధులు మరియు అయోడిన్ వల్లన కలిగే ఉపయోగలను కళాకారులు వారి పాటలు మాటలు ద్వారా అవగాహనా కలిగించారు. చాలా మంది పిల్లల్లో ఇంకా గాయిటార్ వ్యాధి కనబడుతుందని, అలాగే సమతుల్య ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభల గురించి చెప్పారు. పిల్లలలో మంద బుద్ధి,శారీరక పెరుగుదల లోపించడం వంటి విషయల పై అవగాహనా పెంపోందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ నాగఫణి,అవుట్ రీచ్ వర్కర్ స్వప్న, కళాకారులు పుల్లారావు చంద్రమోహన్. సత్యనారాయణ.విజయ్. శాంతి మరియు ప్రజలు అంగన్వాడీ టీచర్స్ హెల్త్ వర్కర్స్.విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ పోస్టుమార్టం చేసి సమగ్ర విచారణ జరిపించి మాకు న్యాయం చేయండి

- ధర్నా చౌక్ లో బాధితుల ఆందోళన









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం కొత్త కలెక్టరేట్ సమీపంలో ఉన్న ధర్నా చౌక్ నందు ముదిగొండ మండలం ముత్తారానికి చెందిన గొల్లమూడి కేశవ (22) డిసెంబరు 25న రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని కనిపించాడని , ఎవరో చంపి ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు సోదరి స్వప్న మరియు కుటుంబ సభ్యులు కొంతమంది గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు . సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కలెక్టరేట్ కార్యాలయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి కి వినతిపత్రం అందించారు . అదే గ్రామానికి చెందిన లంజపల్లి హారిక అనే అమ్మాయితో పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది వారిద్దరూ పెళ్లి చేసుకుందామని అనుకున్నారని , క్రిస్మస్ పండగ రోజున ఇద్దరు కలిసి పెళ్లి చేసుకోబోతున్నారు అని అమ్మాయి తల్లిదండ్రులకు తెలిసి పథకం ప్రకారం ఈ హత్య చేయించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు . సుమారు అర్ధరాత్రి 12 , ఒంటి గంట మధ్యలో కరెంటు గంటసేపు పోయినది ఆ సమయంలోనే గోళ్ళమూడి కేశవుని హత్య చేసి మా ఇంట్లోని ఉరి వేసి చనిపోయినట్లుగా చిత్రీకరించినారు . అట్టి విషయాన్ని ముదిగొండ సీఐ కు తెలియజేస్తే కేసు గురించి ఇంతవరకు నేరస్తులని పిలిపీయకుండా , విచారం చేయకుండా మేము ముదిగొండ పోలీస్ స్టేషన్ కి వెళ్తే ఆ కేసు మర్చిపోండి ఆ కేసు గురించి రాకండి అని అన్నారని పేర్కొన్నారు . దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినా మాకు న్యాయం జరగలేదని , మృతిపై జిల్లా అధికారాలు విచారణ జరపాలని కుటుంబ సభ్యులు భారతమ్మ , నాగయ్య , కుమారి , భద్రమ్మ , సునీత , నవీన్ కొంతమంది గ్రామస్తులు కోరారు .

## ప్రజావాణిలో ఖమ్మంజిల్లా కలెక్టర్ ని కలిసిన రాకసి తండా గ్రామస్తులు..



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మమీల్ ఖాన్ ని రాకసితండ గ్రామస్తులు కలిశారు..ఇటీవల వరద ఉధృతికి కొట్టుకుపోయిన ఇళ్లను ప్రభుత్వం తరఫున ఇల్లు కట్టించి బాధితులకు న్యాయం చేయాలని కోరార.. దానికి సంబంధించి కేశవాపురం గ్రామ పంచాయతీలో తమకు స్థలాన్ని కేటాయించిన ప్రభుత్వానికి మరియు కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా వరద ఉధృతిలో కొట్టుకుపోయిన పశువులకు నష్టపరిహారని త్వరగా అందజేయాలని కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్ కోరారు దీనికి స్పందించిన కలెక్టర్ గారు బాధితులందరికీ ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అజ్మీర తండా మాజీ సర్పంచ్ బాణోతు రవి దేశ్య తిరుమలయపాలెం మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మీర మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా శ్రీ శివాలయ ప్రతిష్ఠ








## మహాకుంభాభిషేక మహోత్సవాలు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనముగా నిర్మించిన శ్రీ శివాలయంలో శ్రీ స్వామివారి, పరివార దేవతా సహిత జీవధ్వజ పాంచాహ్నిక దీక్షా ప్రతిష్టాపన, అమ్మవారి పంచమ పుష్కర (షష్టాబ్ది) పూర్వక మహాకుంభాభిషేక మహోత్సవము దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్ఎం . వీరస్వామి పర్యవేక్షణలో "జగద్గురు శృంగేరి పీఠాధిపతుల ఆశీస్సులతో తాండవ కాశీక్షేత్రం, తపోవనం ధర్మపురి మఠాధిపతులు అనంత శ్రీశ్రీశ్రీ సచ్చిదనంద సరస్వతిస్వామివారి" చేతుల మీదుగా అత్యంత వైభవముగా నిర్వహించారు. గణపతిపూజ, కర్మణ: పుణ్యాహవచనము, ఆధివాసము హెూమము, గర్తన్యాసము, ధాతున్యాసము నూతక్కి శ్రీనివాసరావు, రాజకుమారి దంపతులచే నిర్మించబడిన కళ్యాణమండపం,అన్నదాన సత్రములను ప్రారంభించారు. ఉదయం 11-30 ని?లకు స్థిరమంత్ర, విగ్రహ శిఖర ప్రతిష్ట, తదనంతరం కళాన్యాసం, కళాప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మేళనం, దృష్టి కుంభం, ధేను దర్శనం, మధ్యాహ్నం అమ్మవారి ఆలయములో పంచమ పుష్కర (షష్టాబ్ది) మహాకుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతి, వషక్షత్సర్జనం, అవబృదం, మహదాశీర్వచనం, వండితనత్కారం అనంతరం మహా అన్నదానము నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమమునకు శివలింగము, పానుమట్టం, గణపతి పీఠము, సుబ్రమణ్యస్వామి పీఠము, కోష్టమూర్తులు, నందీశ్వరుడు, జంటనాగు, సూర్యుడు, బలిపీఠము, ద్వారపాలకులు స్వామివారికి మకరతోరణము, కళ్యాణమునకు పట్టు వస్త్రాలు, మంగళసూత్రాలు వనమా వెంకటేశ్వరరావు , ధ్వజస్థంభము మహిపతి రామలింగం, సరస్వతి, లక్ష్మీదేవి-బాదర్ల బాబుజీ, అన్నపూర్ణదేవి, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, దేవతామూర్తులకు యంత్రములు, త్రికులేశ్వరుడు, దీపాలు, హారతులు, నాగాభరణం, ఇత్తడి ధారపాత్ర నందూరి శ్రీనివాస్, వెండి ధారాపాత్ర బిక్షపతి, వెండి నాగాభరణం సంకా వెంకటేశ్వరరావు, నందివాహనం పెండ్యాల సతీష్ లు అందచేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్, వి. పాటిల్ దేవాదాయధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ ఎం. వీరస్వామి, జాయింట్ కలెక్టర్ డి. వేణుగోపాల్ లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకనకదుర్గ దేవస్థానమునకు అనేకమంది దాతలు, భక్తులు, మాజీ ధర్మకర్తలమండలి సభ్యులు హాజరైయ్యారు. సాయంత్రం ప్రత్యేక కళ్యాణవేదికపై "శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవము" నిర్వహించారు.

# క్షయ వాళ్ళది పై అవగాహన కార్యక్రమం




**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివిర్ లో భాగంగా జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ డా.వేణు ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పాండురగాపురం గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి పై అవగాహన, అనుమానితుల గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. క్షయ వ్యాధి బారిన పడి మరణం పొందిన జాబితాలో మనతోపాటు, కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.వ్యాధి లక్షణాలు తెలుపుతూ 15 రోజులకు మించి దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తేమడా లో రక్తం పడటం, మెడ చుట్టూ, సంకలో, గజ్జ లో గడ్డలు వంటి ప్రధాన లక్షణాలు ఉన్నవారు, గతంలో క్షయ వ్యాధికి మందుల వాడిన వారు, వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించుకోవడంతోపాటు కుటుంబ సభ్యులకు,సమాజంలోని ఇతరులకు క్షయ వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని తద్వారా ఈ వ్యాప్తిని భారత సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించడం సాధ్యపడుతుందన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు నిరంతర సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల రూ 1000 లు ఎకౌంట్ లో వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, నేషనల్ ట్యూబర్ ప్లేస్ ఎలిమినేషన్ ప్రోగ్రాం, ఎస్టిఎస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్లుగా ఎల్ వి, కేవి లు ఎంపికలు




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభత్వ రంగ సంస్థ అయినా సింగరేణి సంస్థలో ఖాళీ అయినా రెండు డైరెక్టర్ల ను సోమవారం ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపిక కోసం 10మంది అధికారులకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న డైరెక్టర్ పా, డైరెక్టర్ ఆపరేషన్ పదవులు నిర్వహించిన ఇద్దరి కాల పరిమితి పూర్తయినందున తిరిగి వారినే కొనసాగిస్తారా లేదా అన్న అంశం ఉత్కంఠ కొనసాగింది. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల అధికారి నోటిఫికేషన్ జారీ చేయడంతో సదరు డైరెక్టర్ల ఎంపిక జాప్యం జరిగింది. అయినా రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఖాళీ అయినా ఇద్దరు డైరెక్టర్ల ఎంపిక ప్రక్రియను హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో నిర్వహించారు. ఈ ఎంపికలో సిరాంపూర్ జీఎం ఎల్ వి సత్యనారాయణ, అడ్రియాల ప్రాజెక్టు జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఎంపికైనట్లు యాజమాన్యం ప్రకటించింది. దింతో ఊహకందని విధంగా జరిగిన ఈ ఎంపిక ప్రక్రియ యావత్ సింగరేణిలో చర్చనీయాంశం కావడం కోసం మెరుపు.

# టియుసిఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

## టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి




**పినపాక సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 16న కొత్తగూడెంలో జరిగే టియుసిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. సోమవారం పినపాక మండలం లో వివిధ గ్రామపంచాయతీల వర్కర్స్ ,కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ తో గ్రూప్ మీటింగ్స్, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు, మున్సిపాలిటీ కార్మికులు ఒకే రకమైన పని చేస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ 15,600 వేతనాలు చెల్లిస్తూ, గ్రామపంచాయతీ కార్మికులకు రూ 9,500 లు చెల్లించడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ప్రతినెల వేతనాలు చెల్లించాలన్నారు. వారికి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలన్నారు. కేజీబీవీ నాట్ టీచింగ్ వర్కర్స్ కు కూడా పనికి తగ్గ వేతనాలు అందడం లేదన్నారు. కేజీబీవీ నాట్ టీచింగ్ వర్కర్స్ వేతనాలు కూడా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16న కొత్తగూడెంలో జరిగే టియుసిఐ జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, మౌనిక ,లాలయ్య ,నరసయ్య, రామారావు, సుజాత, విజయలక్ష్మి, నాగమణి, చిట్టెమ్మ, రమణ, నవిత, సునీత, బాలరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని కొత్తగూడెం ,ఇల్లందు జాతీయ ప్రధాన రహదారి తో పాటు ,బోడు ఎక్స్ రోడ్డుకు ఇరువైపులా వాహనదారులు, వస్త్ర దుకాణదారులు, కూరగాయల షాపు యజమానులు, చిరు వ్యాపారస్తులతో పాటు పలు వ్యాపారస్తు నిర్వహించే వారు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్. ఐ . పోగుల. సురేష్,ఎంపీడీవో రవీందర్రావులు హెచ్చరించారు. ప్రధాన వీధుల్లో ట్రాఫిక్‌కు ,తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో సిబ్బందితో కలిసి సోమవారం పర్యటించారు. దుకాణాల ముందు ఇష్టారీతిన వాహనాలు నిలిపి ఉంచడంతోనే ,ఇబ్బందులు ఎదుర వుతున్నట్లు గుర్తించారు. దుకాణదారులకు ఒకటికి, రెండుసార్లు హెచ్చ రించి,పద్ధతి మార్చుకోకుంటే, కేసులు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కూరగాయల అమ్మే వాళ్ళు, తమ కూరగాయలను రోడ్డుమీదికి రాకుండా, లోపటే ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. బస్సులు నిలిపే ప్రదేశాల వద్ద ఆటోలు ఇష్టా రీతిన నిలపడంతో ఇబ్బందులు ఎదురవుతాయని, ఆటోలు క్రమపద్ధతిలో తిరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బోడు రహదారిలో కోయగూడెం ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గు లారీలు పదుల సంఖ్యలో నిత్యం తిరుగుతుంటాయని వ్యాపారస్తులు గమనించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీ దీపికకు, రెండు రోజులలో డ్రైనేజీ దాటి ఎవరైనా, వ్యాపారం నిర్వహిస్తే, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ దీపిక, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన ఇసుక ట్రాక్టర్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలో ఆదివారం అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి వద్ద అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన సంఘటన. టేకులపల్లి ఎస్.ఐ .పోగుల సురేష్ కథనం ప్రకారం. మండలం లోని కొత్తతండా (జీ) గ్రామానికి చెందిన బానోత్ భీమాలాల్ మద్యం మత్తులో ట్రాక్టర్ నడుపుతూ, భూక్యా కల్యాణ్ ఇంట్లోకి దూసుకెల్లడంతో ఇంటికి ఉన్న తడికలు అడ్డురావడం తో ఆగినట్లు తెలిపారు. ఆ ఇంట్లో నివసిస్తున్న తల్లీ, కొడుకులకు ప్రమాదం తప్పినట్లు తెలిపారు. సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని నిండితుడిని, ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బేతంపూడి సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలం బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ పై అవిశ్వాస తీర్మానాన్ని కొత్తగూడెం జిల్లా డిసిఓకు సొసైటీ డైరెక్టర్లు సోమవారము అందజేసారు. తొమ్మిది మంది సొసైటీ డైరెక్టర్లు కంభంపాటి .శ్రీనివాస్ చౌదరి, ఉల్లోజి ఉదయ్, గూడెపుడి కృష్ణార్జున్ రావు, మోహనరావు, లక్కినేని శ్యామ్, బాలాజీ, కుమ్మరి లావణ్య,బానోత్ ఇస్తారి,చీమల లక్ష్మీనారాయణ ఉన్నట్లు తెలిపారు.

## నూతన ఎస్బిఐ సర్వీస్ పాయింట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు సురేందర్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం కొత్తతండ పంచాయతీ నందు బాణోత్ లక్ష్మణ్ నాయక్ నూతన మిని ఎస్బిఐ సర్వీస్ పాయింట్ ఓపెనింగ్ కు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ హాజరై ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవా నాయక్,నాయకులు బాలకృష్ణ, వినయ్, ముచ్చ సుధాకర్,బండ్ల రజినీ ,బండ్ల శ్రీనివాసరావు,జింకల రాజు, బన్సి లాల్,సర్దార్, సుఖ్యా, సరిరాం,రమేష్,మంజ్యా,సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా చేసిన చట్టాలను రద్దు కొరకు పోరాడుదాం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియుసిఐ మహాసభను జయప్రదం చేయాలని టి యు సి ఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి. జరుపుల సుందర్. కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు చెప్పిందొకటి. గెలిచాక చేసేది ఒకటి. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే చట్టాలను చేస్తున్నారని. అన్ని వర్గాల కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కర్షకులకు చేస్తున్న వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టేందుకు ఈ మహాసభ దోహదపడుతుందని వారన్నారు. మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా మహాసభ కరపత్రం ఈకార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) జిల్లా నాయకులు. గుగులోతు మదార్. నాయకులు. గాంధీ. రాజేష్. సాయి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి పొందిన నెల్లూరి గీత




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఫిజికల్ సైన్స్ ఫోరమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున భౌతిక రసాయన శాస్త్ర సబ్జెక్టు టాలెంట్ టెస్ట్ సోమవారం నిర్వహించడం జరిగింది .ఈ టాలెంట్ టెస్ట్ యందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి పదవ తరగతి విద్యార్థిని ఎన్ .గీత ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయి పోటీకి అర్హత సాధించింది .ఈ విజయం సాధించినందుకు జిల్లా విద్యాశాఖాధికారి ఐన వెంకటేశ్వర్ల చారి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ ,మిగతా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎమ్ .మోహన్ రావు ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు ఈ విజయం సాధించామని ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# క్షయ వ్యాధి, కుష్టు వ్యాధులపై అవగాహన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సులానగర్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలకు నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన, అనుమానితులకు క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు తెమడ శాంపిల్స్ సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రక్త ప్రసరణ జరగని గోరు వెంట్రుకలకు తప్పించి శరీరంలోని అన్ని భాగాలకు సోకడంతోపాటు ఎక్కువగా ఊపిరితిత్తులకు క్షయ వ్యాధి సోకుతుందన్నారు. క్షయ వ్యాధి ఒక వ్యక్తి శరీరంలో స్వతహాగా పుట్టదని క్షయ వ్యాధితో ఉన్న వ్యక్తి దగ్గడం తుమ్మడం మాట్లాడడం బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం ద్వారా గాలిలో కలిసిన తుంపర్ల ద్వారా ఆరోగ్యవంతులకు ఈ క్షయ వ్యాధి సోకుతుందని ఒక క్షయ వ్యాధిగ్రస్తుడు సగటున 15 మంది ఆరోగ్య వంతులకు ఈ టీబి వ్యాధిని అంటిస్తాడని కాబట్టి సమాజంలోని ప్రజలందరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని చర్చించుకొని ఈ వ్యాధిని అంతం చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని రకాల వయసు వారికి వచ్చే ఈ వ్యాధి ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారికి పోషకాహార లోపం ఉన్నవారికి మురికివాడల్లో నివాసం ఉండే వారికి కలుషితమైన గాలిలో నివసిస్తున్న వారికి, పనిచేస్తున్న వారికి పొగ త్రాగే వారికి గుట్కాలు తినేవారికి ఎక్కువ శాతం ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు. ముఖ్యంగా 15 రోజులకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం, చంకల్లో, గజ్జల్లో, మెడ చుట్టూతా గడ్డలు, దగ్గినప్పుడు రక్తం పడటం, ఆయాసం లాంటి లక్షణాలు ఉన్న వారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించుకుని త్వరితగతిన మందులు వాడినట్లయితే మరణం సంభవించకుండా ఉంటుందని , ఇతరులకు ఈ వ్యాధి సోకకుండా అరికట్టవచ్చని తెలిపారు. అంతేకాక ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన నిర్ధారణ పరీక్షలు చేసి ఖరీదైన సురక్షితమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు కల్చర్ పరీక్ష చేసి ఆ వ్యాధిగ్రస్తుడికి ఏ రకమైన మందులు ఇస్తే తగ్గుతుందో కచ్చితంగా అవే మందులు ఇవ్వడం జరుగుతుందని సాధారణ టీబి కి అయితే ఆరు నెలలు, డ్రగ్ రెసిస్టెన్స్ వచ్చిన ముదిరిపోయిన టీబీ కి 18 నెలలు వ్యక్తి బరువును బట్టి చికిత్స అందించడంతోపాటు వ్యాధిగ్రస్తుడు మందులు వాడే కాలానికి పోషకాహార నిమిత్తం ప్రతి నెల రూ 1000 లు కూడా రోగి బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని వ్యాధి తగ్గేంత వరకు నిపుణులైన వ్యక్తుల సూచనలు సలహాలు రోగికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఇల్లందు టీబి యూనిట్ అధికారి శంకర్, పంచాయతీ కార్యదర్శులు పవిత్ర, శ్వేత, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ ,నాగుబండి వెంకటేశ్వర్లు ,కొసల్య సింగ్ ,ఏఎన్ఎం అరుణకుమారి ,అంగన్వాడి టీచర్లు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన సీఐ తాటిపాముల సురేష్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని బోరింగ్ తండా గ్రామంలో రాజస్థాన్ హోటల్స్ సుందర్ సింగ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమేపీ వేసవికాలం రాబోతున్న సమయంలో ఒక మంచి ఆలోచన చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్నం పెట్టలేకపోయినా గుప్పెడు నీలనైనా అందిద్దామని ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన రాజస్థాన్ హోటల్ యజమాని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీమా,భూక్య శ్రీను, కిషన్, బుక్యా చిన్ను తదితరులు పాల్గొన్నారు.

## కనివిని ఎరుగని రీతిలో టిడిపి సభ్యత్వాలు నమోదు

### వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉండాలి

### టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర



**చండ్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చండ్రుగొండ మండలంలో కనివినీ ఎరుగని రీతిలో నమోదయిందని అశ్వరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కట్రం స్వామి దొర అన్నారు. సోమవారం టిడిపి మండల స్థాయి సమావేశం మద్దుకూరు గ్రామంలో ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర పాల్గొని పార్టీ నాయకులకు స్థానిక సంస్థల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 – 26 సంవత్సరానికి సంబంధించిన టీడీపీ పార్టీ తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమం అక్టోబర్ 26వ తేదీ నుంచి జనవరి 31 వ తేదీ వరకు కనివిని ఎరుగని రీతిలో నమోదయింది అన్నారు. ఇదే స్ఫూర్తితో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. అందులో భాగంగానే ప్రతి గ్రామంలో గ్రామ శాఖలను ఏర్పాటు చేసుకొని పార్టీకి పూర్వవైభవం వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. అనంతరం మద్దుకూరు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కోదుమూరు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు బి విజయలక్ష్మి మండల నాయకులు చెరుకూరి కిరణ్, బేతి కృష్ణార్జునరావ్, గుగులోతు బాలు, దడిగల మల్లేష్ జంగా శ్రీనివాస్ రెడ్డి నెక్కడపు శ్రీనివాసరావు, పద్దం వెంకటేశ్వర్లు, పోట్రూ వేణు, మాడే శ్రీను, పద్దం నాగరాజు, సోలం ముత్యాలు, చింతల రమేష్, తన్నీరు వెంకటేశ్వర్లు, సూరా కృష్ణ, తదితరు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విలేఖరి మృతి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గత పది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ విలేఖరి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రాచకొండ సంతోష్ కుమార్ (33) గత పది సంవత్సరాల కాలం పాటు మన తెలంగాణ పత్రికలో పనిచేశాడు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఖమ్మం ,వరంగల్ పట్టణంలో వైద్యం అందించారు పరిస్థితి విషమించడంతో సోమవారం ఖమ్మం ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతు డు మండలంలో ప్రతి ఒక్కరికి సుపరిచితుడు కావడంతో కంటతడి పెట్టారు. మృతునికి భార్య కూతురు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 11, ఫిబ్రవరి 2025

# మినిమం వేజ్ అమలు ఈఎస్ఐ, ఈపీఎఫ్ ఆఫీసులు ఏర్పాటు చేయాలి

**కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం రాసూరి శంకర్**

**కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో వినతి పత్రం అందజేత**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం షాపింగ్ మాల్స్‌లో పనిచేస్తున్న సేల్స్ మెన్స్, సేల్స్ గర్ల్స్ గుమస్తాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన గెజిట్ ప్రకారం జీవి మాల్, సిఎంఆర్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షాపుల యజమానులు మినిమం వేజెస్,అధిక పని గంటలు ఉదయం 9.30 గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు పనిచేస్తుంటారు. అధిక పని గంటల వేతనాన్ని అమలు చేయడం లేదు. అలాగే షాపింగ్ మాల్స్‌లో పనిచేస్తున్న అందరికీ ఈఎస్ఐ ఈపీఎఫ్ సభ్యత్యము చెల్లించడం లేదు. పారిశ్రామిక ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వేలమంది ఈపీఎఫ్, ఈఎస్ఐ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ ఆఫీసులు ప్రతి జిల్లాలో ఉండాలని కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం



అధ్యక్షులు రాసూరి శంకర్, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఈఎస్ఐ ఈపీఎఫ్ ఆఫీసులు ఏర్పాటు చేయించగలరని, అలాగే షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న గుమస్తాలకు తెలంగాణ రాష్ట్రం సూచించిన వేతనాలు, చట్టపరమైన ఇతర హక్కులు ఈఎస్ఐ ఈపీఎఫ్ ఆఫీసులో ఏర్పాటు చేయించాలని కోరారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన

**ఐటిడిఏ పిఓ రాహుల్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నాగా సీతారాములు**



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బ్యాట్మింటన్ టోర్నమెంట్ చివరి రోజు విజేతలకు ఐటిడిఏ పిఓ రాహుల్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నాగా సీతారాములు అందించారు. ఆయన మాట్లాడుతు జిల్లాలో క్రీడాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువతలో దాగున్న ప్రతిభ వెలికితీసేందుకు నిధులను తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పిఓ రాహుల్ ను శాలువా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) శ్రీనివాసరావు, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యుగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షయులు వై.వెంకటేశ్వర్లు,సెక్రటరీ రాజేంద్రప్రసాద్, టోర్నమెంట్ నిర్వాహకురాలు, జిల్లా బాడ్మింటన్ కార్యదర్శి సావిత్రి సుధాకర్ రెడ్డి , జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయండి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** మండలం లో నివాసం ఉంటున్న తమకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ లక్ష్మీదేవి పల్లి మండలం ప్రజలు సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం గట్టు మల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీ చెందిన కొయ్య కమ్యూనిటీకి చెందిన ప్రజలు గత 15 సంవత్సరాల నుండి గంగమ్మ కాలనీలో నివాసం ఉంటున్నామని, గట్టు మల్ల గ్రామానికి, తమ గ్రామానికి మధ్య 3 విద్యుత్ స్తంభాలు అవసరమని, తమ పిల్లలకు ఆధార్ కార్డు కోసం ఆధార్ కేంద్రాలకు వెళితే జనన ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని తెలిపారు. ఎప్పటికి వరకు జనన ధ్రువీకరణ పత్రం తీసుకోలేదని, తమ యందు దయవుంచి విద్యుత్ సరఫరాతో పాటు పిల్లలకు ఆధార్ కార్డులు ఏర్పాటు చేసే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. స్పందించిన అధికారులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల రాము. పవన్ కళ్యాణ్. స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు బెండాలపాడు సర్వం సిద్ధం

**భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు ఆదివాసీ గిరిజనులు**





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ 25వ, వార్షికోత్సవము జాతర మహోత్సవాన్ని సర్వం సిద్ధం అయింది. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీ నుండి 15వ, తేది వరకు అంటే నాలుగు రోజులు పాటు జాతర అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాతర కార్యక్రమం పూర్తిగా ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవమైన నిత్యం పూజిస్తున్న వనదేవతలు అయిన సమ్మక్క సారలమ్మల జాతర మొత్తం గద్దెల వద్దే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాతర మినీ మేడారం జాతర తలపించే విధంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 17 తేదీన భోగ్ బండారో కార్యక్రమం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని ఈనెల 17 తేదీన లక్ష్మి దేవిపల్లి మండలం, ఎదురుగడ్డ గ్రామ పంచాయతీ లో భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని కుల సంఘం నాయకులు కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం కరపత్రాన్ని విడుదల చేయించడం జరిగింది. ఈసందర్భంగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి ఎంతో చరిత్ర కలిగిన జాతి అని, బంజారాల ఐక్యత కొరకు అభివృద్ధి కొరకు, బంజారా జాతికి దశ దిశ ను నిర్దేశించిన మహోన్నతమైన శక్తి సేవలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బంజారా ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరగబోయే కార్యక్రమానికి హాజరైవుతానని తెలిపారు. బంజారా సమాజం అందరు భోగ్ బండారో కార్యక్రమాన్ని కలిసి కట్టుగా ఉండి విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘాల ఐక్యవేదిక లావుడియా ప్రసాద్ నాయక్ , గూగుల్ దేవీలాల్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, బాలు నాయక్, నునావత్ రాంబాబు నాయక్, శివనాయక్, సురేష్ నాయక్, మాజీ జిల్లా అధికారి జూంకిలాలు, లాలు , బానోద్ దుర్గాప్రసాద్ నాయక్ , లావుడియా వెంకటేష్ నాయక్, ఉపేందర్ నాయక్, బానోత్ మోహన్ నాయక్, బానోత్ మాన్ సింగ్ నాయక్, బాలాజీ నాయక్, మోహన్ నాయక్, శ్రీను నాయక్, అరుణ్ నాయక్, ధరావత్ నాగరాజు నాయక్, అభి నాయక్,భట్టు హుస్సేన్ నాయక్, పూర్ణ నాయక్, హరి నాయక్ విజయ్ నాయక్ లచ్చు, , భూక్యా బాబు,వీరన్న, మంగీలాల్ నాయక్, పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి

**పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం**





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ జిల్లా రైతు సమన్వయం సమితి మాజీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సోమవారం చంద్రుగొండ మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. చంద్రుగొండ గ్రామానికి చెందిన వారాది రామాచారి సతిమణి ఇందిరమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న అంకిరెడ్డి కృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన సోము వెంకటచారి (60) ఇటివలే గుండెపోటుకు గురై మృతి చెందారు. వారు ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న అంకిరెడ్డి కృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆర్థిక సాయం చేశారు. మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ద్రోనవల్లి చలపతి రావు, పులి సత్యం, సంకా శంకర్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, కడియాల పుల్లయ్య, చాపలమడుగు రాములు, చాపలమడుగు ప్రసాద్, బుంగ శ్రీను, అంతటి రామకృష్ణ, రామారావు, మెకానిక్ చారి, ఎస్కే అన్వర్, చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

# అంజి రెడ్డికి ఎస్,పి సి నూతన కార్యవర్గాన్ని పరిచయం చేసిన ఏఐటీయూసీ నేతలు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరిస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో ఇల్లందు ఎం,పీసీ ఏన్నికైన నూతన కార్యవర్గాన్ని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు ఇల్లందు ఎస్,పీసీ ఎస్ ఎస్ ఓ అంజీరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన కమిటీ ని పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్,పీసీ కార్మికులను ఉద్దేశించి సారయ్య నజీర్ అహ్మద్ లు మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన కమిటికి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ కార్మికుల సమస్యలపై నిత్యం స్పందించాలని భాద్యతాయుతంగ పనిచేయాలని వారు సూచించారు. ఫిట్ కార్యదర్శి తొ పాటు పదకొండు మంది పిట్ డెలిగెట్స్ ను ఎన్నుకునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, దాట్ల వేంకటేశ్వర్లు, టి కామరాజు, రామస్వామి, హూసేన్, ఎస్ రవి, సురేష్ బాబు, నజీరుద్దిన్, ఎస్ తిరుపతి, జమీల్, వాసం వేంకటేశ్వర్లు, పాపారావు,ఆర్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.కె.ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)-** ఎం.కె.ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన సికింద్రాబాద్ వారాసిగూడలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార ప్రజా సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని సోమవారం హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ బంజారాహిల్స్‌లోని వారి నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎం.కె.ఎం ఫౌండేషన్ ఫౌండర్ పి.మురళి కృష్ణ,మొహమ్మద్ అజీమ్,ర్.శివ ప్రసాద్,జి.సాయి ఆస్కాష్ యాదవ్,ఎం.శివ శంకర్,జి.హరవింద్ కుమార్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.